File Copy
Dept. of Information and Public Relations, A.P.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

రక్షణ చర్యల్లో మరణించిన పోలీసుల ఆస్తి
సంపదపన్ను లేకుండా చేయనున్నట్లు శ్రీటి.టి.కె
న్యూఢిల్లీ, ఆగస్టు 31
శత్రువులతో పోరాటములోగాని, అసాంఘిక శక్తుల వెదుర్కొడములోగాని పాణాలు పోగొట్టుకున్న పోలీసుల ఆస్తిపై సంపదపన్ను తొలగించడానికి వచ్చే ఆర్థిక బిల్లులో ఏర్పాట్లు చేస్తానని లోకసభ సభ్యుల కోర్కెను మన్నిస్తూ నేడు సప్లిమెంటరీ బడ్జెటుపై తొలి పరిశీలన ముగిసిన సందర్భముగా ఆర్థికమంత్రి శ్రీ టి.టి. కె. ప్రకటించారు. చర్చకు జవాబు ఇస్తూ ఆయన ప్రత్యక్ష పన్నుల ప్రస్తుతరేట్లు యథాతథంగా ఉంచడమో లేదా తగ్గించడమో సంభవించవచ్చునని ఆశించారు. ఆదాయం పై 60 శాతం గరిష్ఠ రేటులోకూడా ప్రభుత్వం తనకవసరమైనన్ని పన్నుల్ని రాబట్టవచ్చునన్నారు.

గొప్ప తగ్గింపు అమ్మకం
కంచి, ధర్మవరం, బెనారస్, బెంగుళూరు, ఆర్ని, మైసూర్ కథాన్ పట్టుచీరెలు మరియు కాటన్ చీరెలు, కోయంబత్తూరు, వోరయూర్, గుంటూరు, గద్వాల, మధుర, అస్సాం, చందేరి, అన్నిరకముల పట్టుకణుముల పీసెస్.
15% నుంచి 80% తగ్గింపు సెప్టెంబర్ 30 వరకు మాత్రమే
బెజుగం వెంకయ్య (B. VENKAIAH)
పట్టుల వ్యాపారస్తులు, రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్ ఫోన్: 72848
(Kuchi) రెసిడెన్సీ: 78885

సంపుటి 18 సంచిక 228 | హైద్రాబాదు బుధవారం 1 సెప్టెంబర్ 1965 4 పేజీలు 7 పైసలు | స్థాపితం: 1926 రి. నెం. H 92

యుద్ధవిరమణ రేఖకు 8 మైళ్లువెళ్లి మన సేనలమోహరింపు

ఆక్రమిత కాశ్మీరులో కొట్టు మిట్టాడుతున్న దారిద్ర్యం

కాశ్మీర్ మంత్రి గులాం రసూల్ కథనం

శ్రీనగర్, ఆగస్టు 31
ఆక్రమిత కాశ్మీరు ప్రజలు ఎంతటి ఘోర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నదీ ఇప్పుడిప్పుడే వెల్లడవుతున్నది. కాశ్మీరు రాష్ట్ర పబ్లిక్ వర్క్సుమంత్రి గులాం రసూల్ కొందరుపోలీసుఉన్నతోద్యోగులతో కాల్పుల విరమణ రేఖకు అవలనున్న 14 గ్రామాలను చూచివచ్చారు. ఈ గ్రామాలను మన సైనికులు ఈ మధ్య విముక్తి చేశారు. మంత్రి పోలీపీర్ కనుమవరకూ వీరు వెళ్ళారు.

ఈ గ్రామాలలో మొత్తము ఐదు వేల మంది ప్రజలున్నారు. గత 18 సంవత్సరాలుగా తాము చక్కెరగాని, కిరోసిన్ ఆయిలుగాని చూడలేదని మంత్రికి చెప్పారు. వస్త్రాలు గాని, ఇతర జీవితావసర వస్తువులుగాని లభించటం లేదన్నారు. దారిద్ర్య దేవత విలయతాండవాన్ని మంత్రి స్వయంగా చూచారు.

ఈ గ్రామాల ప్రజలంతా మనరక్షణ దళాలకుబహిరంగా సాయపడుతున్నారని మంత్రి చెప్పారు.

దురాక్రమణదారులఆటకట్టించుటకే సాయుధ చర్య

పాకిస్తానీ దుండగులు అక్రమంగా ప్రవేశించిన మార్గాలను స్వాధీనపరచుకొని, వారి రాకకు శాశ్వత అవరోధాన్ని కలిగించే ఉద్దేశ్యంతోనే భారత సైన్యాలు కాల్పుల విరమణ రేఖను అధిగమించి స్థావరాలను ఏర్పరచుకొంటున్నాయని కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ శ్రీనగర్‌లో జరిగిన ఒక సభలో ప్రకటించారు. పాకిస్తాన్ కెదిరింపులను లక్ష్యము చేయకుండా, దురాక్రమణ చర్యకు మూలమైన కారణాల తుడిచివేతకు భారత దేశం సిద్ధంగా వున్నదన్నారు. పోలీపీర్ కనుమను భారత సైన్యాలు ఆక్రమించిన వార్తను ప్రకటించగానే, సభలో హర్ష ధ్వానాలు చెలరేగాయి.

దుండగుల విధ్వంసక చర్యలు

రాజౌరీ ప్రాంతంలో ప్రవేశించిన దుండగీడులు విద్యాలయాలను, వైద్యశాలలను, పంచాయతీ కార్యాలయాలను కాల్చివేసినట్లు, జమ్మూ ప్రదేశ్ కాంగ్రెసు నాయకులు వెల్లడించారు, నిస్సహాయులైన పాకిస్తానీ దుండగులు పారిపోతూ ప్రజలమీద్ల గొడుతున్నారని, అత్యాచారాలను చేస్తున్నారని అన్నారు.

దుండగీండ మోసపు చర్యలు

పాకిస్తానీ దుండగులు బంజారాల వలె వేషధారణచేసి, మన రక్షణ దళాల కమ్మగప్ప తూస్తున్నట్లు పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్. పి. యన్. సిన్హా వెల్లడించారు. రక్షణ దళాలు పసిగట్టి వీరిని నిలవేసిన సమయంలో పాకిస్తాన్ ప్రభుత్వ దుశ్చర్యలకు గురైన కాందిశీకులమని మొత్తుకుంటున్నారట!

పంచదారపై కంట్రోల్ తొలగింపు ఉద్దేశ్యం లేదు

లోకసభలో ఆహార వ్యవసాయ ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31
మనకు ప్రతిపక్షం వాడకానికి అవసరమయ్యే పంచదారలో 21 శాతం నిలవగా ఉంచడానికి ప్రభుత్వం నిర్ణయించినదని అందువల్ల ప్రస్తుతపరిస్థితులలో పంచదారపై కంట్రోలు తొలగించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని ఆహార వ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చ్యవన్ నేడు లోకసభలో తెలిపారు.

వివిధ రాష్ట్రాలకు ఇచ్చే నెలసరి కోటాలలో 18 వేల టన్నుల చక్కెర పెంచబడినదని గూడా వీరు తెలిపారు.

1964-65కయిపంచదార ఉత్పత్తికి ఒక లక్ష్యమంటూ ఏర్పరచ బడలేదని ఈ సంవత్సరం 32 లక్షల టన్నులు ఉత్పత్తి అయిందని అందనా వేయబడినదని ఒక ప్రశ్నకు డి. ఆర్. చ్యవన్ సమాధానమిచ్చారు. మన దేశములో ఉత్పత్తిఅయ్యే చెరకులో 88 శాతం పంచదార తయారీకి మిగతాది బెల్లం ఖండసారి చక్కెర తయారీకి వాడబడుతున్నదన్నారు.

పాకిస్తాన్‌లో ముస్లిమేతర మైనార్టివర్గాల బాధలు

ఆందోళనాకరంగా ఉన్నాయని విదేశాంగమంత్రి వివరణ

కొత్తఢిల్లీ, ఆగస్టు 31
పాకిస్తాన్‌లోని ముస్లిమేతర మైనారిటివర్గాలను నిలిపి పీడించటం, భారత ప్రభుత్వానికి ఆందోళనకలిగిస్తున్నదని, దాని దానికి సులభమైన పరిష్కార మార్గము తమకు కనుపించలేదని రాజ్యసభలో విదేశాంగమంత్రి శ్రీస్వర్ణ సింగ్ అన్నారు. ఐక్యరాజ్య సమితికి ఈ సమస్యను నివేదించాలన్న ప్రతిపాదనను వీరు తోసిపుచ్చారు.

భారతదేశానికి వలసవచ్చే పాకిస్తాని కాందిశీకుల ఆస్తి రక్షణకు ప్రభుత్వం మేమి చేస్తున్నదో కొందరు సభ్యులు తెలుసుకోగోరారు.

ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీస్వర్ణసింగ్, మన దేశ వచ్చే కాందిశీకులకు నష్టపరిహారము ఇవ్వటములేదన్నారు.

పాకిస్తాన్‌మీద ప్రతీకార చర్యలు జరుపాలని ఒక సభ్యుడుచేసిన సూచనను కూడా మంత్రి నిరాకరించారు.

స్వదేశం రాదలచిన భారతీయులకు పాకిస్తాన్ అధికారుల ఆటంకం

తూర్పుపాకిస్తాన్‌లోని 1,80,000 భారతీయులు, అధికారప్రాబల్యాన్ని, పాకిస్తాన్ అధికారుల నిర్బంధాల వల్ల స్వదేశానికి తిరిగిరాలేకపోయారని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీ మీనన్ రాజ్యసభలో వెల్లడించారు.

తంతి ఇంజినీరింగు సిబ్బంది జీతపు సమ్మె

హైదరాబాదు, ఆగస్టు 31
అఖిలభారత మూడవ తరగతి తంతి ఇంజినీరింగు సిబ్బంది యూనియన్ ఆదేశానుసారంఇచ్చటి తంతి ఇంజినీరింగు సిబ్బంది నిరవధికపూర్వకంగా సెప్టెంబర్ 1వ తేదీన జీతము నిరాకరిస్తారు. ఈఆందోళన ఒకదినం రోజులపాటు జరుగవచ్చు.

మరికొన్ని దేశాలతో దౌత్య సంబంధాలు

ఏర్పాటు ప్రభుత్వం ఆలోచిస్తున్నది

న్యూఢిల్లీ, ఆగస్టు 31
భారతప్రభుత్వం కోనాక్రి మరియు బాంజి బార్‌లలో దౌత్యకార్యాలయాల ఏర్పరచనిర్ణయించినదని స్పెయిన్‌లో చార్జి డి ఆఫర్స్ బదులు రాయబారి నియమించ బడుతాడని మంగోలియాలో గూడ దౌత్య కార్యాలయాన్ని ఏర్పరచుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు రాజ్యసభలో విదేశ వ్యవహారాల మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ వి.ఎం.బోర్డియావేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు.

భారత్‌లో జపాన్ ప్రధానిప్రతినిధి పర్యటన

టోక్యో, ఆగస్టు 31
జపాన్ ప్రభుత్వ పక్షము లిబరల్ డెమోక్రాటిక్ పార్టీ ఉపాధ్యక్షుడు షోజిరో కాసామీరా సెప్టెంబరు 5వ తేదీనుండి ఒక వారము రోజులపాటు బర్మా-భారత దేశాలలో పర్యటిస్తారు. కాసామీరా జపాన్ ప్రధాని ఇసాకో సాటో ప్రతినిధిగా ఈదేశాలలో పర్యటన జరుపుతారని ప్రకటించబడింది.

జపాన్ ప్రధాని వ్యక్తిగత సందేశాలను కాసామీరా బర్మా - భారత్ ప్రధాన మంత్రులకు అందజేస్తారని కూడా వెల్లడించారు.

వర్కింగ్ జర్నలిస్టులకు రెండో తాత్కాలిక సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 31
రెండో తాత్కాలిక సహాయాన్ని ఆమోదించే ప్రశ్నను భారతప్రభుత్వం పరిశీలిస్తూ వుందని తెలుస్తున్నది.

వర్కింగు జర్నలిస్టులకు రెండో తాత్కాలిక సహాయం ప్రకటించబడాలని వర్కింగు జర్నలిస్టుల ఫెడరేషన్ డిమాండును కార్మిక మంత్రిత్వశాఖ పరిశీలనకు తీసుకొన్నదని తెలియజేసినట్టుకూడా వెల్లడైనది.

వర్కింగు జర్నలిస్టులచట్టం సెక్షన్ 18 (ఎ) దృష్ట్యా రెండో తాత్కాలిక సహాయం పట్ల అనుమానాలు రెలిబుచ్చబడడంవల్ల ఆ అంశాన్ని న్యాయ మంత్రిత్వశాఖ అభిప్రాయంకోసం పైడిమాండును పంపారు.

గాంధీ మహాత్ముని రచనలు

అక్టోబరులోగా 60 సంపుటాల ప్రచురణ పూర్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 31
రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ఈవేళ రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ గాంధీమహాత్ముని రచనలు సంకలనంచేసి సంపుటాలుగా ప్రచురించడం జరుగుతున్నదనీ ఇంతవరకు ఇంగ్లీషులో 15 సంపుటాలు, హిందీలో 18 సంపుటాలు ప్రచురితం అయ్యాయనీ, ఇలా మొత్తం 60 సంపుటాలు వస్తాయనీ వీటి ప్రచురణ 1969 అక్టోబరు నాటికి పూర్తి కాగలదనీ ఆశిస్తున్నారనీ తెలియచేశారు.

భారత సేనల కైవశం

హాజీపీర్ కనుమను పట్టుకొనుటలో అపూర్వ శక్తియుక్తుల ప్రదర్శనం

ఉరిరంగములో యుద్ధవిరమణరేఖ ప్రాంతం, ఆగస్టు 31
శ్రీనగరుకు, కాశ్మీరులోయ ప్రాంతానికి అతివగ్గరి మార్గమైన హాజీపీరు కనుమను ఆక్రమించి అద్భుతమైన విజయాన్ని సాధించిన మన రక్షణ దళాలు ఇప్పుడు ఉరీ - పూంచు రంగములో 200 చదరపు మైళ్ళ ప్రదేశాన్ని పాకిస్తానీ దాడి దారులనుండి నిర్ముక్తంచేస్తూ యుద్ధ విరమణ రేఖకు అవల 8 మైళ్ళ ప్రాంతము వరకూ స్థిరపడ్డారు. 81 చదరపు మైళ్ల ప్రాంతము ఇప్పుడు పూర్తిగా మన దళాల స్వాధీనంలో ఉంది. పీర్ పంజల్ పర్వత శ్రేణిలోని బెడోరి (12300 అడుగులు), సాంఖ్ (9500 అడుగులు), వెడ్ వాలీగలీ (10300 అడుగులు) మున్నగు మరో 7 స్థావరాలు కూడా మన దళాల కైవసమయ్యాయి.

ఈ అద్భుత విజయముతో మన దళాలలోనూ, అధికారులలోనూ సంతోష స్ఫూర్తులు ఎంతో అధికమైనాయి. పాకిస్తాన్ ఎంతటి ప్రతిఘటన కాపించినా ఎదుర్కొని నిర్జించడానికి మనవారు ఉత్సాహితులవుతున్నారు.

ఈసంఘర్షణలలో అనేక ప్రదేశాల నుండి అందుతున్న వార్తల్నిబట్టి 150 మందివరకూ పాకిస్తానీ దుండగులు చనిపోయినట్లు భావించ బడుతున్నది. దీనితో ఇప్పటి పాకిస్తానీమృతులసంఖ్య దాదాపు 1800 కు పెరిగింది.

కాశ్మీర్‌లో మన దళాల విజయాల పట్ల ఈవేళ విదేశాంగ వ్యవహారాల పార్లమెంటు సంప్రదింపుల సంఘం సమావేశంలో అన్నిప్రక్షాలవారూ హర్షం వెల్లడించినట్లు ఢిల్లీనుండి వార్త చేరింది. భారతప్రభుత్వ కాశ్మీర్ విధానాన్ని విదేశాంగమంత్రి శ్రీస్వర్ణ సింగ్ స్పష్టంచేశారు. ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్ కాశ్మీర్ పరిస్థితిపై సమితిసైనిక ప్రతినిధిజనరల్ నిమ్మోతో సర్వోన్నత సమావేశమై చర్చల్ని పూర్తి చేశారని నేడోరేపో ఆయన ఒక ప్రకటన చేయవచ్చునని అది ఏమైఉంటుందో ఊహించడం కష్టమనీ సర్దార్ స్వర్ణ సింగు ఈసమావేశంలో తెలియజేశారు, పిట్నాం సమస్య, ఆఫ్రికా ఆసియా రాగ సమావేశాల వివరాలూ కూడా ఈసమావేశంలో సర్దార్ స్వర్ణసింగు వివరించినట్లు తెలుస్తున్నది.

హాజీపీర్ విజయం

కాల్పుల విరమణరేఖకు అవల ఉరీ, పూంచ్ స్థావరాల మధ్యనున్న హాజీపీర్ కనుమను మనసైన్యాలు 27-8 తేదీలమధ్య రాత్రిలో అతిచాకచక్యంగా వశపరచుకొన్నాయి.

ఈమధ్య అక్రమంగా కాశ్మీర్ లోయలో ప్రవేశించిన పాకిస్తానీదుండగులు ఈ కనుమగుండానే వచ్చారు.

ఈ ప్రయత్నంలోనే మన సైన్యాలు 12,800 అడుగుల ఎత్తున ఉన్న మరొకస్థావరం, బెడోర్ ను కూడా వశపరచుకొన్నాయి. ఇది ఉరీకి ఆగ్నేయంగా కొమ్మిదిమైళ్ళ దూరంలో ఉంది.

మనసైనికులు, రెండుపాయలుగా చీలి, అతినేర్పును సాహసాన్ని, ప్రదర్శించి హాజీపీర్ కనుమను పట్టుకొన్నారు. దీనిని పట్టుకొనుటకు మన సైన్యాలు శత్రువు అధీనంలోఉన్న దుర్గమ పర్వత ప్రాంతాలలో 15 మైళ్ళవరకూ కొమ్చుకపోవాలసి వచ్చింది. ఈ సందర్భంలో భీకరపోరాటము జరిగింది. మనకంటె శత్రువుకు మూడురెట్లు అధికంగా ప్రాణనష్టం జరిగినట్లు భావించబడుతున్నది. శత్రు ఆయుధసంపత్తి అధికంగా వశపడినట్లుకూడా తెలుస్తున్నది.

ఈ లోయగుండానే దురాక్రమణదారులు ప్రవేశించుటకాశ్మీరికి ఆయుధసహాయంకూడా ఈమార్గాన్నే వస్తున్నది. దీన్ని స్వాధీనం చేసుకోవటమువల్ల శత్రువులప్రవేశానికి ఆయుధాలసప్లయికిఅంతరాయంకలుగుతుంది.

ఈవార్తలను రక్షణమంత్రి లోకసభ, రాజ్యసభలలో ప్రకటించినపుడు సభ్యులు హర్ష ధ్వానాలు చేశారు, కష్టసాధ్యమైన ఈకార్యాన్ని సాధించిన మన రక్షణదళాలను అభినందించారు.

1948లో ఈ కనుమను స్వాధీనం చేసుకొనుటకు మనసైన్యాలు విఫలయత్నంచేసి, చివరకు ప్రయత్నాన్నే విరమించాయి. ఈసారి పట్టిన ఎత్తుగడ, దీనిని వశపరచుకొనుటకు పాయపడింది. ఇది సైనిక వ్యూహరీత్యా ఘనకార్యంగా ఎంచబడుతున్నది.

ఈవార్త కాశ్మీర్ప్రజలను పరమానందభరితులు చేసింది. ఈ విజయం వల్ల పూంచ్ నగర రక్షణ సులభమని జమ్మూ-కాశ్మీరులను కలుపుతూ మరొక మార్గనిర్మాణానికిపీఠికలగుతుందని అభిజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.

పాక్ దళాలతో పఠాన్ తెగల తీవ్ర పోరాటం

పర్గానీ ప్రాంతంలో కమ్యూనికేషన్లు ధ్వంసం చేసినట్టు కాబూల్ రేడియో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 31
వజీర్‌స్థాన్‌లోని గుర్విక్ తెగకు చెందిన పఠాన్ కొండజాతులవారు పెద్దయెత్తున శేంధీకరించబడిన పాక్ సాయుధదళాలతో తీవ్రస్థాయిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తూనేవున్నారు. ఈకొండజాతులవారు పర్గానీ ప్రాంతంలోని కమ్యూనికేషన్ల సంబంధాలను ధ్వంసంచేసినట్టు, ఆ ప్రాంతంలోని టెలిఫోన్ కేంద్రాన్ని కూడా కూల్చివేసినట్టు నేడు కాబూల్ రేడియో ప్రకటించింది.

బెలూచిస్తాన్‌లో ఈ పఠాన్ తెగవారు ఒక పాక్ సైనిక పట్టాలు వాహనాన్ని చుట్టుముట్టి భారీ యెత్తున ఆహార సామగ్రిని, ఆయుధ సామగ్రిని ప్యాధీనం చేసుకున్నారు ఎన్నో మోటారు వాహనాలను ధ్వంసం చేశారు.

ఈ పఠాన్ తెగవారి తిరుగుబాటు రోజురోజుకి విస్తరిస్తూవుంది. వజీరిస్తాన్‌లోని కాహిరాఘా ప్రాంతంలో పాకిస్తాన్ తన సాయుధ దళాలను భారీ యెత్తున శేంధీకరించిందని, పైతెగ ప్రజలను పాక్ ఆదుపులోకి తేవడానికి ఇంకా కొన్ని చర్యలను తీసుకొంటూ వుందని కాబూల్ రేడియో వివరించింది.

ఈ వజీర్ తెగల నాయకుడు అల్ ముజీద్ వాజర్ అలీఖాన్ ఇటీవల ప్రకటనచేస్తూ తమపోరాటం పరాకాష్ఠాయికి చేరుకున్నదని, పాక్ శత్రువులను ఊపిరి సలపనివ్వకుండా తాము ప్రతిఘటించి తీరుతామని అన్నాడు. .....

కారు ప్రమాదం

హైదరాబాద్, ఆగస్టు 31
కర్నూలు నుండి హైదరాబాద్‌కు వస్తుండగా ఈ సాయంత్రం నగరానికి 19 మైళ్ళ దూరానగల పాలకోల్ గ్రామం వద్ద రాష్ట్ర హోం మంత్రి మీరహ్మాదలీఖాన్ కారు ప్రమాదానికి లోనయింది. మంత్రి నిరపాయముగా బైటపడగలిగారుగాని కారులో ఉన్న మాజీఎం.ఎల్.ఏ మీర్జాషుకూర్ బేగ్‌కు మంత్రి పి.ఏ శాదాబాయియుద్దీన్‌కు గాయాలు తగలాయి. డ్రయివరుకు, కారులో ఉన్న సయ్యద్ అబ్దుల్ రసూఖాదిరి (ఉస్మానియా యూనివర్సిటీ)కి కూడా ఎట్టి ప్రమాదమూ జరుగలేదు.

కారువర్షంవల్ల రోడ్డుమీద మలుపు తిరుగడంలోజారి ఒకచెట్టుకుకొట్టుకోగా ఈ ప్రమాదం జరిగింది. అందరూ అదే కారులో నగరానికి వచ్చారు. నేరుగా ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళి మంత్రి గాయపడినవారిని చికిత్సకయి చేర్చి ఇంటికి వెళ్ళారు.

తాజా పరిస్థితి వివరాలు

కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖ దాటి ఉరికి దక్షిణముగా పూంచ్ వరకుగల 200 చదరపు మైళ్ళ ప్రదేశములో భారత రక్షణదళాలు పాకిస్తానీ దుండగుల్ని తరిమితరిమివిరిచేయడం కొనసాగిస్తున్నాయి. గత 24గంటలలో ఇది మనదళాలకు గొప్పవిజయమని చెబుతున్నారు. హాజీపీర్‌కనుమ వద్ద సమీప ప్రదేశాలలోనూ మన దళాలు స్థిరపడుతున్నాయి.

నేటి ఉదయంవరకూ అందిన వర్తమానాల్ని బట్టి మన దళాలు ఆక్రమించుకున్న స్థావరాలలో 62 మంది పాకిస్తానీ దుండగుల శవాలు దొరికాయని తెలిసింది. మరో 51 మంది గాయపడ్డారని కూడా తెలుస్తున్నది. ఒక పాకిస్తానీ మేజర్, మరో 18గురు ఇతర స్థాయి అధికారులు పట్టుబడ్డవారిలో ఉన్నారు. ఈ చర్యలో మన వారు 14గురు చనిపోయారు. పాకిస్తానీదుండగులు చావగా మిగిలిన వారు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ వైపు పారిపోతుండగా హాజీపీర్‌కనుమ వద్ద వారిని మనదళాలుఅటకాయించాయి. రెండు పెద్ద సంఘర్షణలు, మరికొన్ని స్వల్పసంఘర్షణలలో పలువురు పాకిస్తానీలు మరణించినట్లు రక్షణ శాఖకు అందుతున్నవార్తల్ని బట్టి తెలుస్తున్నది. ఆగస్టు 29న జరిగిన ఒక పెద్ద సంఘర్షణలో 200మంది పాకిస్తానీల్ని మన దళాలు ఎదుర్కొని ఛిన్నాభిన్నముగా చెదరగొట్టారు. ఈఘర్షణలో ఆయుధసామగ్రిని, 49 శవాలను వదిలి పాకిస్తానీలు ప్రక్క అడవులలోకి పారిపోయారు. అదేరోజు కాశ్మీర్‌లోయ ప్రాంతంలో జరిగిన మరో సంఘర్షణలో 27గురు దాడిదారులు చనిపోయారు ఈ సంఘర్షణ ప్రాంతాలలో ఒకచోట గ్రామస్తులుతెచ్చిన సమాచారాన్ని బట్టి 89మంది పాకిస్తానీల శవాలు పూడ్చిపెట్టబడగా వారుచూసినట్లు తెలిసింది. ఒక పోలీస్ స్టేషన్‌పై దాడిసందర్భంగా గత 24 గంటలలో మరో 18మంది పాకిస్తానీదాడిదారుల్ని మనదళాలు నిర్వంధించాయి.

జమ్మూకు నైరుతిగా 15 మైళ్ళ దూరంలోవున్న దాక్రోయ్ వద్ద ఆదివారము రాత్రి జరిగిన సంఘర్షణలో ఇద్దరు పాకిస్తాన్ విధ్వంసకులు ప్రాణాలు కోల్పోయారు. మనవారెవరికీ ఎట్టి నష్టమూ జరుగలేదు.

మృతకళేబరాలను సోదాచేయగా, పాకిస్తాన్ఆర్డినెన్సు ఫ్యాక్టరీ గుర్తులు గల రెండు చేతిబాంబులూ, 40భారత దేశపు రూపాయలు, మూడు ఇతర దుస్తులూ దొరికాయి.

పాక్ దుండగీండ్రిచే 21మంది గ్రామస్తుల హత్య

భారతసైనికులు పాకిస్తానీల వెన్నాడి 8రమందిని వధించిన కథనం

న్యూఢిల్లీ, ఆగస్టు 31
కాశ్మీర్‌లోయకు వాయవ్యంగాఉన్న నౌగామ్‌లో 21మందిని పాకిస్తాన్ దాడిదారులు వధించారు. భారత సైనికులకు వీరు తమ ఉనికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చారని అనుమానించి పాక్ దుండగులు ఆపని చేశారు. ఈతోగా భారతసైనికులు వచ్చి 88 మంది పాక్ దుండగుల వధించారు.

ఆగస్టు8వ తేదీన ఈ గ్రామం నుండి పరివరంలోగల ఆడవికి కట్టెల కొరకు వెళ్ళిన కొందరు బాలికలు పాకిస్తానీ దుండగులు ఆఅడవిలోదాగిఉండటాన్ని చూచారు. ఈ బాలికలు తమ ఇండ్లకు వచ్చి తల్లితండ్రులకు ఈ దుండగుల సమాచారాన్ని తెలుపగా వారు అధికారులకు ఆ వర్తమానాన్ని అందచేశారు. భారత సైనిక బృందము ఆ అడవికి వెళ్ళేలోగా దుండగులు పెద్దమొత్తంలో ఆయుధాలు మందుగుండు సామాగ్రిని వదలి బాలికబుద్ధి చెప్పారు. మరునాడు సాయంత్రమే ఈ దుండగులు అకస్మాత్తుగా ఈ గ్రామాన్ని చుట్టుముట్టి ఇండ్లను దోచడము ప్రారంభించారు. నల్గురు గ్రామస్తుల చంపారు. దీనిపై గ్రామస్తులు ఎదురుతిరగగామరో17మందినిచంపారు. ఆతర్వాత గ్రామానికి నిప్పంటించి దోచిన సామానును తీసుకొనివెళ్ళారు. కాలుతున్న ఇండ్లను చూచి భారత కావలి సైనికులు వెంటనే వచ్చి పారిపోతున్న దుండగుల వెన్నాడారు. ఈ ఘర్షణలో 88మంది దుండగుల వధించారు. వలుపురి గాయపడి చనిపోయిన వారిని, తాము దోచిన ఆస్తి ఆయుధాలు మందుగుండు సామగ్రిని వదలి బాలికబుద్ధి చెప్పారు.

దురాక్రమణదారుల ప్రవేశమార్గం

ప్రాజెక్టుల కేటాయింపులో ఆంధ్రకు అన్యాయం

తిరుపతి గోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

తిరుపతి, ఆగస్టు 31
పదిహేను సంవత్సరాల కాలము ప్రణాళికలు అమలు జరిగినా, దేశంలోని లక్షలకొలది ప్రజానీకానికి నీటి ఫలితాలు కొంచెమైనా అందలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

ప్రణాళికలు జయప్రదంగా అమలు పరచుటకు అందరినీ ప్రభుత్వము సమీకరించలేక పోయిందని అన్నారు "మనం మూడు ప్రణాళికలను అమలు జరిపాం. వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం. దాని వల్ల లక్షలాది ప్రజానీకానికి మేలు చేకూరలేదు. ఈ ప్రణాళికలు ప్రజల ప్రణాళికలు కాలేదు" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయము, అంతర్జాతీయ అభివృద్ధి సమితి పరుపతి శాఖల సమష్టి ఆధ్వర్యాన ఏర్పరుచబడిన గోష్ఠిని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి ఈ విషయాన్ని చెప్పారు. ప్రాంతీయ అసమానతను అధికము చేసే పద్ధతిలో ప్రాజెక్టుల కేటాయింపులు జరిగితే, ప్రణాళికలు జాతీయ ప్రణాళికలు కాలేవన్నారు.

ఈ విషయములో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని, న్యాయంగా మన వాటాకు రావలసినన్ని రాలేదని వివరిస్తూ, ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వము, ప్రణాళికా సంఘము మన అభ్యర్థనలను ఆలించలేదన్నారు.

పలుతుబడి పనిచేయటంవల్లనో, మరో కారణము చేతనో, ఖర్చులధికమవుతాయని తెలిసికూడా, కొన్ని ప్రాంతాలకు పరిశ్రమలను కేటాయిస్తున్నారు. "కొన్ని రాష్ట్రాలకు కోరిన పన్నీ ఇస్తున్నారు. మరికొన్ని రాష్ట్రాలకు అవసరమైన వాటినే సిఫారసిస్తున్నారు" అని శ్రీ రెడ్డి అన్నారు-

ధర్మల్ విద్యుదుత్పత్తికి కావలసిన నీరు, బొగ్గు వున్నాయి; కాని, వ్యవసాయానికి విద్యుత్‌ను అందించలేక పోతున్నాము; రాష్ట్రములో అపార వనరుల సంపదలున్నాయి. పనిచేసే ప్రజా నీకం వుంది. ఇవన్నీ సక్రమంగా వినియోగించబడటం లేదన్నవ్యథనువీరు వ్యక్తం చేశారు.

నాగార్జునసాగరు ప్రాజెక్టు నిర్మాణంరాష్ట్రానికి ఆర్థికంగా భారమైనది; దీని జాతీయ ప్రాముఖ్యాన్ని గుర్తించి కేంద్రం నిర్మాణ బాధ్యతలను స్వీకరించ లేదు. మనమే పూర్తి చేయాలంటే పదిహేను సంవత్సరాలు పట్టవచ్చు. కేంద్రంస్వీకరిస్తే రెండేండ్లలో పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు.

ఈప్రాజెక్టువల్ల రాష్ట్రంలో ఇరవై టన్నుల ఆదనపు పంట పండుతుందని చెబుతూ, ప్రస్తుతం కేంద్రరాష్ట్రము నుండి తీసుకుంటున్న ఏడున్నర లక్షల టన్నులలో పాటు ఈ ఆదనపు పంటను కేంద్రంతీసుకోవచ్చును అన్నారు.

కార్యాలయం మార్పు

హైదరాబాదు, ఆగస్టు 31
ఇంతవరకూ సచివాలయభవనాల్లో పని చేస్తున్న అభివృద్ధి శాఖ సంఘం ఆగస్టు 31వతేదీనుంచి హైదరాబాదు-22, సైఫాబాదులోని 'శ్రీపర్వత్' నెం-1-12-ప యి వేటు భవనంలోకి మార్చబడినది.

విద్యాశాఖ డైరెక్టోరేటు విభజన పథకం

త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదని విద్యామంత్రి వెల్లడి

మద్రాస్, ఆగస్టు 31
ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖ డైరెక్టోరేటును విభజించే ప్రతిపాదనను ప్రభుత్వము పరిశీలిస్తున్నదని, ఈ విషయమై త్వరలోనే ప్రభుత్వము ఒకనిర్ణయానికి రాగలదని చేయి ఇక్కడ ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి పత్రికా విలేకరులతో చెప్పారు.

ఈ విభజన పథకము కింద ప్రాథమిక, సెకండరీ విద్యను ఒక డైరెక్టరు శాఖ, ఉన్నత విద్యను రెండో డైరెక్టరుశాఖ నిర్వహిస్తుంది. ఇక సాంకేతిక విద్యకు ఇదివరకే విడిగా ఒక డైరెక్టరుశాఖ ఉన్నదని మంత్రి వివరించారు.

ఈరోజు శ్రీ బలరామిరెడ్డి మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ యమ్. భక్తవత్సలమును కలుసుకున్నారు. మద్రాసు రాష్ట్రములో ఇప్పటికే అమలులో వున్న ఈ డైరెక్టోరేట్ విభజన పథకం ఉపరాసను, నిర్వహణ విషయాలను ఆయన తెలుసుకున్నారు.

దేశద్రోహులు అరెస్టులు

మొరాదాబాదు, ఆగస్టు 31
స్థానిక ఉర్దూ వారపత్రిక సంపాదకుడు సరాఫత్ హుస్సేన్ మహీల్ సిద్ధిఖీ నిన్న సాయంత్రము భారత రక్షణ నిబంధనల కింద అరెస్టుచేశారు. విహారు పోలీసుల వారంటుపై గోరఖపూరులో ఒక ఫర్నిచర్ వ్యాపారస్తుడైన ముస్లిమునుకూడా అరెస్టుచేశారు.

హైదరాబాద్, వరంగల్
పిలుపు
మీ బాధల నివారణ కొరకు

కవి రాజ్
పండిట్
దుర్గాదత్త
శర్మ
వైద్య
వాచస్పతి
ని

సంప్రదించండి:
గుండెజబ్బు, నరముల బలహీన అజీర్ణ వ్యాధులు, నెత్తురు చెడిపోవుట, బోదకాళ్లు, లుకోడర్మా, ఉబ్బసము, హిస్టీరియా, అతిమూత్రవ్యాధి, మొలలు మొదలగు దీర్ఘవ్యాధుల నిర్మూలనకు.

హైదరాబాదు నందు సెప్టెంబర్ 1 వ తేది సా॥ 4-00 నుండి 7-30 గం. వరకు, సెప్టెంబర్ 2 వ తేది: ఉ॥ 7-30 నుండి 1-00 గం॥ సా॥ 4-00 నుండి 7-30 వరకు శాంతిమహల్ హోటల్, సింగ్‌కోఠిరోడ్ (ఫోన్: 35591)

వరంగల్ సెప్టెంబర్ 3 వ తేది: ఉ॥ 7-30 నుండి సా॥ 4-00గం॥ వరకు హోటల్ నటరాజ్ బోర్డింగ్, లాడ్జింగ్, రైల్వే స్టేషన్‌రోడ్. (ఫోన్: 232)

పై సమయముల గమనించి వారి సలహా పొందండి.

నిర్లక్ష్యశాలం తప్పకుండుటకు వీరు, విమానములో ప్రయాణం చేయుదురు.

KALPA PHARMACY
Navratna Chowk,
JULLUNDUR CITY,
(East Punjab)

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత నైనా మీ కెట్టి కారణము వల్లనైనా స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ కౌహన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము) వాంపల్లి,
పబ్లిక్‌గార్డెన్ రోడ్, హైదరాబాద్

సెంట్రల్ రైల్వే
ప్రకటన

వరంగల్ స్టేషన్ ద్వారా కరీంనగర్ సర్వీసు చేయబడుచున్న ఔట్ ఏజన్సీలో 1-9-65 నుండి ఔట్ వార్డు-ఇన్ వార్డు బుకింగ్ ప్రారంభించబడినది.

i. 'స్మాల్స్' మరియు వాగన్ లోడ్స్‌లో గుడ్స్ ట్రాఫిక్ మరియు
ii. పార్సిల్స్ ట్రాఫిక్ స్థానిక మరియు యీ బుకింగ్‌లలో.

ఈ ఔట్ ఏజన్సీ శ్రీ బాలరామ్ మూటి, ఏజంట్ బర్మా షెల్, లైసెన్సయా కాసర్ వారి ద్వారా పని చేయబడును.

ప్రేలుడు, మరియు అపాయకరమైన గుడ్స్, ఆయుధాలు విమాయింపు వస్తువులు సినిమాటోగ్రాఫ్, జంతువులు, పశువులు, మోటార్ కార్లు భాగములలో కాకట్టి క్యారేజీలు, విడిగుడ్స్, పెద్ద మొత్తములో గల వస్తువులు మొదలగునవి ఈ ఔట్ ఏజన్సీలో నిర్వహించబడవు.

అమలులో వున్నట్టి నిబంధనలు, షరతులనుబట్టి ఈ ఔట్ ఏజన్సీ ద్వారా గుడ్స్ ట్రాఫిక్ ఆమోదించబడును.

ఆలిండియా రేడియో
హైదరాబాద్

హైదరాబాద్, సరూర్ నగర్ లోని ట్రాన్స్‌మిటింగ్ స్టేషన్‌లో 50 ఎకరముల భూమిలో గల పచ్చిక బొమ్మటుకు రు. 50/- ధరావతు పైకంతో 22-9-65 సా॥ 3-0 గం॥ వరకు టెండర్లను కోరబడుచున్నవి. ఇతర వివరములు, ఇంజనీర్, ఆలిండియా రేడియో, ట్రాన్స్‌మిటర్ బిల్డింగ్, సరూర్ నగర్, హైదరాబాద్.

DA-24(88)/65

చాంద్ర విశ్వావసు సం॥
భాద్రపద శుద్ధ షష్ఠి
ఉ 11-46 శాకా రా 11-14
రాత్ర 2-30 మొ: 4-12 వరకు
[శాలివాహనశకము: 10-6-1887]
1-9-1965 బుధవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

1 సెప్టెంబరు 1965 బుధవారం

అలీగఢ్ విశ్వవిద్యాలయ వ్యవహారాలు

—o—

గడచిన ఏప్రిల్ నెల 25 వ తేదీన అలీగఢ్ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు నవాబ్ అలీయావర్ జంగ్ మీద విశ్వవిద్యాలయ ఆవరణలో పెద్ద యెత్తున దౌర్జన్యము జరిగినది; దౌర్జన్యపూరితమైన యీ సంఘటన తరువాత మొట్టమొదటి సారిగా మొన్న ఆదివారము నాడు నవాబ్ అలీయావర్ జంగ్ అలీగఢ్ విశ్వవిద్యాలయ అధ్యాపక సమావేశములో ప్రసంగించినారు. అలీగఢ్ విశ్వవిద్యాలయ అధ్యాపకులకు సంబంధించిన యీ సమావేశములో ప్రసంగించుచు గడచిన ఏప్రిల్ నెల 25వ తేదీన జరిగిన అరాజక సంఘటనకు సంబంధించిన విషయాలను శ్రీ అలీయావర్ జంగ్ వివరించినారు; తమ మీద పెద్ద యెత్తున దాడి జరిగి గాయపడిన తరువాత అలీగఢ్ సంఘటనలను గూర్చి నవాబ్ అలీయావర్ జంగ్ బహిరంగముగా తమ అభిప్రాయాలను ప్రకటించలేదు. ఏప్రిల్ 25 నాటి సంఘటనలకు బాధ్యులయిన వారిని గూర్చి భవిష్యత్తులో యిటువంటి సంఘటనలు పునరావృత్తము కాకుండుటకై తీసుకొనదలచిన చర్యలను గూర్చి అలీగఢ్ విశ్వవిద్యాలయపు అధ్యాపకుల సమావేశములోనే నవాబ్ అలీయావర్ జంగ్ మొట్టమొదటి బహిరంగ ప్రకటన చేయడము ఆయన పరిపాలనా దక్షతను, పట్టుదలను నిరూపించుచున్నవి.

మొన్న ఆదివారమునాడు అలీగఢ్ విశ్వవిద్యాలయపు అధ్యాపకుల సమావేశములో మాట్లాడుచు నవాబ్ అలీయావర్ జంగ్ చెప్పిన విషయాలను, ప్రత్యేకించి అధ్యాపకులకు రాజకీయ పక్షాలకుఉన్న సంబంధాలనుగూర్చి, యిక్కడి అల్పసంఖ్యాకవర్గాలకు దొరుకుతున్న స్వాతంత్ర్యాన్ని గూర్చి శ్రీ అలీయావర్ జంగ్ వివరించిన అంశాలను దేశములోని వారందరు జాగ్రత్తగా గమనించవలసియున్నది. ఏప్రిల్ 25 నాటి సంఘటనలను గూర్చి మాట్లాడుచు అలీగఢ్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆఫీసు సిబ్బంది అసమర్థముగా వ్యవహరించడమేగాక రాజకీయాల కారణంగా అవిశ్వసనీయముగా గూడా ప్రవర్తించినదని నవాబ్ అలీయావర్ జంగ్ తెలిపినారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపక, పరిపాలనా వర్గాలకు సంబంధించిన వారు తమ పాత్రను సరిగా నిర్వర్తించలేదని, విశేషించి అధ్యాపకులు విద్యావిషయాలతో సంబంధములేని రాజకీయ పక్షాల నుండి ప్రేరణను, ఉత్తేజాన్ని పొందుచున్నారని శ్రీ అలీయావర్ జంగ్ వివరించినారు. అలీగఢ్ విశ్వవిద్యాలయపు విద్యార్థులతోపాటు అధ్యాపకులుగూడా బయటి రాజకీయ పక్షాలతో సంబంధాలను కలిగి ఉండడము, విశ్వవిద్యాలయపు పరిపాలనా వర్గము సయితము అల్లరిమూకలతో అసాంఘిక శక్తులతో, చేతులు కలుపడము ఘోరమైన విషయము.

రాజకీయ పక్షాలు, మతోన్మాదవర్గాలు, అసాంఘిక శక్తులు విద్యారంగములో చేతులు దూర్చడమువలన జరిగే విపరీతమైన సంఘటనలకు అలీగఢ్ విశ్వవిద్యాలయపు సంఘటనలు మచ్చుతునకల వంటివి. అలీగఢ్ విద్యార్థులు యింకను కుట్రలు జరుపుచున్నట్లు శ్రీ అలీయావర్ జంగ్ వెల్లడించినారు. ఈ కుట్రల వెనుక బయటిశక్తులు పనిచేయుచున్న వనడములో యెంత మాత్రము సందేహము లేదు; యీ కుట్రలను అణచడములో యెంత మాత్రము దయాదాక్షిణ్యాలు చూపరాదు. అలీగఢ్ విశ్వవిద్యాలయములో విద్యార్థులకు సీటు యివ్వడానికి యిటీవల క్రొత్తగా రూపొందించిన నియమాలను నవాబ్ అలీయావర్ జంగ్ తిరిగి సమర్థించినారు; ముస్లిమ్ విద్యార్థులు భారతదేశములో యెక్కడివారైనప్పటికిని ప్రతిభ ఉన్నచో అలీగఢ్ విశ్వవిద్యాలయములో సీటు దొరుకడము అన్ని విధాలా న్యాయము కాగలదు, విద్యాప్రమాణాల దృష్ట్యా, అలీగఢ్ విశ్వవిద్యాలయాన్ని నిజమైన జాతీయ ముస్లిం విశ్వవిద్యాలయంగా రూపొందించవలసిన అవశ్యకత దృష్ట్యా శ్రీ అలీయావర్ జంగ్ అనుసరించుచున్న విధానాలు సవ్యమైనవి, సమంజసమైనవి. అలీగఢ్ విశ్వవిద్యాలయ ఆర్డినెన్స్ ద్వారా ముస్లింల హక్కులకు భంగము కలిగినదని కొందరు లేవదీసిన నిజాన్ని నవాబ్ అలీయావర్ జంగ్ గట్టిగా ఖండించినారు. సమర్థత, అపారమైన పరిపాలన అనుభవము కలిగిన నవాబ్ అలీయావర్ జంగ్ నేతృత్వములో అలీగఢ్ విశ్వవిద్యాలయము అచ్చమైన జాతీయ విశ్వవిద్యాలయముగా రూపొందగలదని విశ్వసించుచున్నాము.

—

పంచాయతీఘర్ ప్రారంభోత్సవము

వల్లంపెల్లి ఆగస్టు 31

మెట్టుపల్లి జిల్లాకు సందలి వల్లంపెల్లి గ్రామములో ప్రజలు స్వయముగా నిర్మించుకున్న రమారమి 2500 రు.ల విలువగల నూతన పంచాయతీఘర్‌కు గౌ.డి హన్మంతరావు గారు మెట్టపల్లి సమితి అధ్యక్షులు ఈ మధ్య ప్రారంభోత్సవము గావించిరి. 6వ తరగతి ప్రారంభోత్సవము శ్రీయుత నారాయణరావు గారు డి వై.ఇ.ఓ.యస్ గారు చేసిరి, బహిరంగ సభకు శ్రీయుత భీమ్‌రావు బి.డి.ఓ గారు అధ్యక్షత వహించిరి. శ్రీ వై హన్మంతరావు మరియు పి.శంకరయ్య గార్లు ప్రారంభోత్సవములు గావించిరి. శ్రీ.జి. రంగారావు స్థానిక సర్పంచ్ గారు సమితి అధ్యక్షులకు సన్మాన పత్రమును సమర్పించిరి. గ్రామ పంచాయతీ యువజన సంఘం పద్మశాలి సంఘం విద్యార్థి సంఘం మరియు పాఠశాల పైపునుండి నివేదికలు నివేదించబడినవి. సమితి అధ్యక్షులు మరియు బి.డి.ఓ.గారు గ్రామస్థుల కృషిని శ్లాఘించి తగువిధముగా సహకరించుటకు హామీల నిచ్చిరి శ్రీ బి.అంజయ్య వి.ఉ.గారి వందన సమర్పణ అనంతరము జాతీయగీతాలాపనతో సభ దిగ్విజయముగా ముగిసినది.

గణేశ్ ఉత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 31

ఇసామియాబజారులోని రామదాసు దేవాలయంలో 1-9-1965 సా॥ గం. 7 నుండి 8 వరకు చలనచిత్ర ప్రదర్శనము. (సమాచార పౌరసంబంధాల శాఖ) 2-9-1965 రా. గ. 9 నుండి శ్రీ సన్నిధి నాట్యకళాసమితి వారిచే "పాపఫలితము" (తెలుగునాటకము) ప్రదర్శించబడుతుంది.

భారీ విద్యుత్ యంత్రాగారంలో త్వరలో ఉత్పత్తి ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 31

ఇరవై యేడున్నర కోట్ల రూపాయల ఖర్చుతో రామచంద్రాపురంలో నిర్మించబడుతున్న భారత్ విద్యుత్ యంత్రాగారం సెప్టెంబరు ఆఖరు వారంలోగాని, అక్టోబరు రెండవ తేదీనగాని పనిచేయటం ప్రారంభిస్తుంది. తొలుత 12 మెగావాట్ల టర్బయినులు ఉత్పత్తి ప్రారంభమవుతుంది. 1966 వ సంవత్సరము జూన్ మాసానికి తయారైన సరుకు ఉపయోగపడే స్థితికి వస్తుంది.

ఈ కర్మాగార నిర్మాణానికి 6,500 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇచ్చింది. 800 ఎకరాల స్థలంలో ఈ కర్మాగారము నిర్మించబడుతుంది. మిగిలిన స్థలము కర్మాగారంలో పనిచేసేవారికి గృహవసతుల ఏర్పాటుకు వినియోగిస్తారు.

కర్మాగారంలో ఉత్పత్తి మూడు దశలుగా ప్రారంభమవుతుంది. తొలి దశ ఉత్పత్తికి అంతా సిద్ధం అయింది. ఈ సంవత్సరం నవంబరు మాసానికే రెండవ దశ ఉత్పత్తికి యంత్రాగారభాగాలు నిర్మితమవుతాయి. డిసెంబరు నాటికి మూడవ దశ నిర్మాణంకూడా పూర్తవుతుంది.

కర్మాగారంలో వివిధ పరిమాణ శక్తులుగల టర్బోజనరేటర్లు సాలుకు పద్నాలుగు కోట్ల రూపాయల విలువ చేసేవి ఉత్పత్తవుతాయి.

భారీ పరికరాల ఉత్పత్తికి కావలసిన పలురకాల చిన్న తరహా పరికరాల ఉత్పత్తి కూడా ఇందులో జరుగుతుంది.

కర్మాగారానికి యెనిమిదిన్నర మైళ్ళ రైల్వేలైను, ఆవరణలో పెద్ద మార్షలింగ్‌యార్డు, రెండు డీజెల్ ఇంజనులు ఉన్నాయి.

కర్మాగారానికి కావలసిన నీటిని మంజీరా ప్రాజెక్టు నుండి రాష్ట్ర ప్రభుత్వము తక్కువధరకు సప్లయి చేస్తుంది. కర్మాగార వినిమయానికి 28.765 మెగావాట్లవిద్యుత్ అవసరమవుతుంది.

దీనిలో మొత్తం నాలుగువేల మంది పనిచేస్తారు. 220 మంది ఇంజనీర్లు కూడా ఉంటారు.

ఉద్యోగులకూ, కార్మికులకు గృహవసతి కల్పనకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 75 పడకలతో ఒక వైద్యశాల, ఒక హైయ్యర్ సెకండరీ స్కూలు, రెండు ప్రయిమరు సర్వీస్ విద్యాలయాలు, పోలీసు స్టేషన్, పోస్టాఫీసు, స్టేట్ బ్యాంకు బ్రాంచి అగ్నివిర్యాపక దళం రేషన్ షాపు ఇత్యాది పౌరవసతులు కల్పింపబడతాయి.

పశ్చిమగోదావరి జిల్లాలో ధాన్యానికి ఇబ్బంది

హైదరాబాద్ ఆగస్టు 31

ఆంధ్రప్రదేశులో పారవంతమైన తీరప్రాంతములో ఒకప్పుడు సౌభాగ్యవంతముగా వర్ధిల్లిన పశ్చిమ గోదావరి జిల్లాకూడా ప్రస్తుతము ఆహార ధాన్యముల ధరలు విపరీతముగా పెరుగుటవల్ల గడ్డురోజుల నెదుర్కొంటున్నది.

సారవంతమైన భూములలో పుష్కలముగా పండించుకొను రైతులతో నిండిన తాడేపల్లి గూడెంలో కూడా నిచ్చగాండ్రు ఇంతవరకు బియ్యము తప్ప మరియొకటి ఎరుగని వారిప్పుడు చాలవరకు పైసలనే బిచ్చముగా అందుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవి. ఇంతవరకు కాఖాహారులకు ఇబ్బందిగా ఉంటు యుండినది ఇప్పుడు మాంసాహారులు కూడా శాఖాహారులకు వలెనె ఇబ్బందులకు లోను కావలసిన పరిస్థితులు ఏర్పడినవని కారణము వస్తుతము కోడిగుడ్లు చేపలు కూడా దొరకుటకు కష్టమైనవి.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను విముక్తం చేయాలి

పశ్చిమబెంగాల్ పి. ఎస్. పి అధ్యక్షుడ

కలకత్తా, ఆగస్టు 31

పాకిస్తాన్‌ను పాలించే ముఠా కపట వ్యూహాల ప్రకటించి భారత ప్రభుత్వం తన విధానాలు రూపొందించుకోవాలని ప్రజాసోషలిస్టుపార్టీ పశ్చిమబెంగాల్ శాఖ కోరింది.

కాశ్మీర్ దినసందర్భముగా ఈశాఖ ఏర్పాటుచేసిన సభలో ఆమోదించిన తీర్మానమందు పాకిస్తాన్ ఆక్రమణ నుండి కాశ్మీరుకు పూర్తిగా విముక్తం చేయాలని కచ్ ఒప్పందాన్ని రద్దుచేయాలని పాకిస్తాన్ రెండుఖండాలమధ్య భారతదేశంమీదుగా విమానసర్వీసును అనుమతించరాదని కెరుబారిని పాకిస్తాన్‌కు అప్పగించరాదని కోరబడినది.

దేశంలో ఉక్కు పరిశ్రమాభివృద్ధి

న్యూఢిల్లీ, ఆగస్టు 31

దేశంలో గత నాలుగు సంవత్సరాలలో ఉక్కు ఉత్పత్తి, దిగుమతి వాడకాలకు సంబంధించిన ఈక్రింది వివరాలు గమనార్హం:

	ఉత్పత్తి	దిగుమతి	వాడకాలు
	టన్నులలో		
1961-62 లో	2965	938	3903
1962-63 లో	3814	847	4661
1963-64 లో	4296	881	5177
1964-65 లో	4361	956	5317

తృతీయ పంచవర్ష ప్రణాళికాలంలో 102 లక్షల ఉక్కుకడ్డీలు ఉత్పత్తి చెయ్యాలని లక్ష్యంగా నిర్ణయించారు. రూర్కెలా, బిలాయ్, దుర్గాపూర్ ఉక్కుకర్మాగారాలను విస్తరించి చెయ్యడం ద్వారానూ 10 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి శక్తిగల క్రొత్త కర్మాగారం బోకారోలో నెలకొల్పడం ద్వారానూ ఈలక్ష్యం సాధించాలని ఉద్దేశించారు. బోకారో కర్మాగారం నిర్మాణములో జరిగిన ఆలస్యం దృష్ట్యా ఉత్పత్తి లక్ష్యాలను తగ్గించి సవరించారు. ఇటీవలి అంచనాలను బట్టి దేశంలో 97 లక్షల టన్నుల మేరకు ఉక్కుకడ్డీలు అవసరం అవుతున్నాయని తెలుస్తున్నది. తృతీయ ప్రణాళికలో మొత్తం అయిదు సంవత్సరాలలో సూ ఏటా సుమారు పది లక్షల టన్నులు చొప్పున ఉక్కు దిగుమతి చేసుకోవడం జరిగింది. దేశంలోకూడా ఉక్కు ఉత్పత్తి ఇతోధికంగానే ఉన్నది. అయినా దేశంలో ఉక్కు కొరత ఎక్కువగానే ఉంటూ వచ్చింది. దేశంలో ఉత్పత్తి అయి కడైతేనేమి, విదేశాల నుంచి దిగుమతి చేసుకొన్నదైతేనేమి మొత్తం మీద లభ్యమైన ఉక్కుతో సూరింట పది వంతులు మాత్రమే గృహ నిర్మాణానికి వినియోగం అవుతున్నది. మిగతాదంతా చిన్నతరహా, పెద్దతరహా పరిశ్రమలలో ఉపయోగింపబడుతోంది. ప్రత్యేక రకాల ఉక్కు ఉత్పత్తి అవసరాలకు తగినంతగాలేదు. ఇటీవల కొద్ది సంవత్సరాలుగా ప్రత్యేకరకాల ఉక్కు ఏటా 52,000 నుంచి 77,000 టన్నుల వరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. 1967 నాటికి దేశంలో ఏటా 200,000 టన్నుల ప్రత్యేక రకాల ఉక్కు ఉత్పత్తి కాగలదని అంచనా.

ఏటా 165లక్షల ఉక్కు ఉత్పత్తి చెయ్యాలని ప్రస్తుతం లక్ష్యంగా నిర్ణయించారు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి చతుర్థ ప్రణాళిక ఆఖరు నాటికి ఉత్పత్తి శక్తి విషయంలో లక్ష్యం సాధించడం జరిగినా వాస్తవంగా జరిగే ఉత్పత్తి 13 లక్షల ఉక్కుల మేరకు మాత్రమే ఉండగలదని అంచనా. ఏటా 130నుంచి 140 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి సాధింపలేకపోతే ప్రస్తుతం లాగానే ముందుముందుకూడా పెద్ద మొత్తంలో ఉక్కు సామగ్రులు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తుంది.

ప్రపంచంలో 1950-1963మధ్య కాలంలో ఉక్కు ఉత్పత్తి మూడు రెట్లు పెరిగిన ఆరు దేశాలలో భారతదేశం ఒకటి. మరొకటి జపాన్.

మనదేశంలో 1957లో 36లక్షల టన్నులు, 1962 లో 70 లక్షల టన్నులు ఉక్కు వినియోగించబడింది. మొత్తంమీద ప్రపంచ మంతటితోనూ పోలిస్తే ఈదేశంలో ఉక్కు వాడకం ఎక్కువగా పెరిగింది.

ఈదేశంలో 1951 లో ఒక్కొక్కరు 4.8 కిలోల ముడి ఉక్కు వినియోగించేవారు. 1957 కు 9.2 కిలోలకూ, 1962కు 15.6 కిలోలకు అది పెరిగింది.

ప్రథమ పంచవర్ష ప్రణాళికారంభంలో ఈ దేశంలో సుమారు 15 లక్షల టన్నులు మాత్రం ఉక్కు ఉత్పత్తి అయ్యేది.

కోటి 2 లక్షల టన్నులు ఉక్కుకడ్డీలూ, 15 లక్షల టన్నులు దుక్కు ఇనుము మూ, 2 లక్షల టన్నులు మిశ్రమ ఉక్కునూ ఉత్పత్తి చేయాలని తృతీయ ప్రణాళిక లక్ష్యం.

పబ్లిక్ రంగం కర్మాగారాల ఉత్పత్తికి 1963-64 నాటికి నిర్ణయించిన లక్ష్యాలలో ఉక్కు నూటికి 99.4 వంతులూ, ఉక్కుకడ్డీలు నూటికి 97 వంతులూ విక్రయానికి వినియోగపడే ఉక్కు నూటికి 94 వంతులు సాధించటం జరిగింది.

చతుర్థ పంచవర్ష ప్రణాళికాలంలో కోటి 65 లక్షల టన్నులు ఉక్కు కడ్డీలు (కోటి 25 లక్షల టన్నులు శుద్ధి చేసిన ఉక్కు) 40 లక్షల టన్నులు దుక్కు ఇనుము, 5 లక్షల టన్నులు మిశ్రమ ఉక్కు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించవచ్చు.

ఉక్కు ఉత్పత్తికి చతుర్థ పంచవర్ష ప్రణాళికలో నిర్ణయించిన లక్ష్యాలను సాధించటానికి ప్రస్తుతం పనిచేస్తున్న ఉక్కు కర్మాగారాలను అభివృద్ధి పరుస్తారు. 40 లక్షల టన్నులు ఉక్కు ఉత్పత్తిచేసే కర్మాగారం ఒకటి బోకారో వద్ద యేర్పాటు చేస్తారు. కొత్తకొత్త కర్మాగారాలను గూడా స్థాపిస్తారు.

దేశంలోని సమగ్రమైన ఉక్కు కర్మాగారాలు చతుర్థ పంచవర్ష ప్రణాళిక అంతానికి ఏడాదికి సుమారు 25 లక్షల టన్నులు పోత ఇనుము ఉత్పత్తి చేయగలదని అంచనా. ఇదేగాకుండా ప్రైవేట్ రంగంలో యేర్పాటు చేయబడిన కర్మాగారాలు గూడా పోత ఇనుమును తయారు చేస్తాయి.

ఇటీవల హైదరాబాద్‌నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయరుగా ఎన్నికైన శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి డిప్యూటీ మేయర్ రహ్మతుల్లా కమిషనర్ అజిత్‌సింగ్ కలరు.

అమెరికా-పాకిస్తాన్ సంబంధాలలో మార్పులపై ఊహాగానాలు

అమెరికా - పాకిస్తాన్ సంబంధాల్లో మార్పులొస్తాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రానున్న మార్పులను, భారత పాకిస్తాన్ దేశాలకు ప్రస్తుతం కాశ్మీరులో జరుగుతున్న ఘర్షణల దృష్ట్యా అతిగా అంచనా వేయటము లాంఛనీయం కాదని భావించబడుతున్నది. కనీసం అమెరికా, కాశ్మీరు ఘటన విషయములో భారత ప్రభుత్వ కథనాన్ని నమ్మినదన్న విషయము, భారత దేశానికి కొంత ఉపశమనాన్ని కలిగించింది.

ఇంతవరకూ, భారతపాకిస్తాన్ వివాదంలో, అమెరికాసానుభూతిపాకిస్తాను వైపే ఉన్నదని చెబుతూ, న్యూయార్కు టైమ్సు పత్రిక, ప్రస్తుత సంఘర్షణలకు అమెరికా పాకిస్తానును గట్టిగా మందలించిందని వ్రాసింది.

భారతదేశానికి పాకిస్తానుకయ్యాల మారి పొరుగైనదనే విషయాన్ని అమెరికా గ్రహించింది; అలాగే ఇది ముఠాలు మార్చే జిత్తులమారి మిత్రమని కూడా అమెరికా గ్రహించినట్లు వాషింగ్‌టన్‌లో భావించబడుతున్నది.

.....

శ్రీ చైతన్య ఆదర్శ కళానికేతన్

హైదరాబాదు, ఆగస్టు 31

జవహర్ నగర్‌లో ఈనెల 28 వ తేదీన సర్వసభ్య సమావేశము శ్రీ కె. రాజేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగినది. ఈ సభలో పలువురు సమితి అభివృద్ధిని కొనియాడిరి, తరువాత యీ క్రింది సభ్యులను యెన్నుకోవడము జరిగినది:

అధ్యక్షుడు శ్రీ ఎం. కిషన్, ఉపాధ్యక్షుడు: శ్రీ హెచ్. దశరథ్, కార్యదర్శి, సంగీత దర్శకులు: శ్రీ ఎం. దేవరాజ్, నృత్యదర్శకుడు: శ్రీ కె. రాజేశ్వరరావు, పర్యవేక్షణ: శ్రీ జి. పండరి, ప్రోగ్రాం కంట్రోలర్: శ్రీ కె. రామదాస్, కార్యకర్త: శ్రీ డి. అంగద్ కుమార్.

సెప్టెంబరు నెలకు సూచనలు:-

వరిచేలకు పట్టు పేలు-వాటి నివారణ

వర్షాలముల్లో వర్షములు కురియనప్పుడు లేతవరిచేలకు ఈవరిపేలుపట్టి ఆకులలోని రసమును పీల్చి వేస్తాయి. అప్పుడు చేనుఎర్రబడిరగనారిపోతుంది. తరచు పాతనీటిని తీసివేసి కొత్తనీరును పెట్టడంవలన కొంతవరకు ఈపీడ తగ్గుతుంది. నూటికి 0.05 వంతున బి. హెచ్.సి. కలిపిన నీటిని చేనుపై చల్లడము వలన ఈపీడనశిస్తుంది.

వరిపంటకు ఎరువులు

నత్రజని ఎరువులలో అమోనియం సల్ఫేటు వరిపంటకు మంచివని చేస్తుంది ఎకరానికి 150 నుండి 200 పౌనుల అమోనియం సల్ఫేట్ వేసినట్లయితే 400 నుండి 500 పౌనుల వంట ఎక్కువగా పండుతుంది. హైదరాబాదు ప్రాంతపు భూములలో ఎకరానికి 150 పౌనుల సూపర్ ఫాస్ఫేటును గాని, ఎముకల పొడిని గాని వేసినట్లయితే మంచిపంట పండుతుంది.

పొగాకు నారుమళ్లు

సెప్టెంబరు మొదటి వారములో లంకపొగాకు విత్తనాలను చల్లాలి. ఆగస్టుమాసములో చల్లినవారుమళ్లకు మూడు వారముల తరువాత లోర్డో మిశ్రమాన్ని కాని, పెరవాక్సునుగాని చల్లాలి. 100 చదరపు అడుగుల వారు మడికి ఆరుగ్యాలన్‌ల మందుచల్లితే పరిపోతుంది. మడిలో చాలినంత మందునే చల్లాలి కాని పొర్లిపోనీయ కూడదు వారానికి ఒకపర్యాయము ఈమందును చల్లితే సరిపోతుంది. ముసురుపట్టి వర్షములు కాగానే కురిసే సమయములో వాలుగయిదు రోజులొక పర్యాయం ఈమందును చల్లాలి. మాగుడు తెగులు తగిలిన మొక్కలను చేతితో పీకివేసి, ప్రత్రిదేశమును బోర్డో మిశ్రమంతోగాని, పెరవాక్సుతోగానికుద్ధిచేయాలి. మడిలో నారు ఒత్తుగా ఉన్నచోట్ల కొన్ని మొక్కలను పీకివేసి వల్లనచేయాలి. నాలుగయిదు వారములమళ్ళకు ఒకపౌను అమోనియం సల్ఫేటును 20 గ్యాలన్‌ల నీటిలో కలిపి నీటిని చిమ్ముడబ్బాలోమళ్ళలోచల్లాలి ఎరువు చల్లిన తరువాత ఒకపర్యాయము నీటితో మడిని తడుపుట వలన అకులమధ్య నిలిచిపోయినఅమోనియం సల్ఫేటు కొట్టుకొనిపోయి ఆకు దెబ్బతినదు

ఈ పొగవారును నాటబోయే పొలములో పచ్చిరొట్టకు పైరువేసినట్లయితే ఈనెల 15 వ తేదీలోపుగా పడగొట్టి దున్నాలి. అప్పుడే సవంబరులో నాటబోయే పొగవారుకు సత్తువచేకూర్చడానికి తగిన వ్యవధి ఉంటుంది. పచ్చిరొట్ట బాగాకుళ్ళి మట్టిలోకలియడానికి ఈ 1 న్నర - 2 నెలల వ్యవధి చాలును. పచ్చి ఎరువుపైరును పూత పూయకముందే పడగొట్టి కలియదున్నడం మంచిది.

పెరటి తోటలు

ఎత్తుగా చేసిన మళ్ళలో పూగోభి, టొమాటో, వంగ విత్తనాలను ఈనెలలో చల్లాలి. వర్షాలు వెనుకపట్టడానికి ముందు శీఘ్ర ప్రదసంబంధమైన తెగుళ్ళు పాదులకు పట్టకుండా బోర్డో మిశ్రమాన్ని పాదులపై చల్లాలి. చీడ పురుగులను అరికట్టడానికి డి-డి-టి-, బి-హెచ్-సి- మందులను పొట్ల, బీర, ఆనప, దోస మొదలయిన పాదులమీద చల్లకూడదు వీటిని చల్లడం వలన ఒక విధమయిన వాసన ఈ కూరగాయలకు పట్టుకుంటుంది వీటికి బదులుగా ఆకులను తినే పురుగులను, అరికె పురుగులను అరికట్టడానికి లిన్‌డేన్ పొడరును ఉపయోగించాలి. టొమాటోలు నేలపైనఆనుకోకుండా కర్రలతో కట్టులుపెట్టాలి. వడలిన కుళ్ళిన కాయలను తొలిగించివేయాలి. ఆకుమడత తెగులు సోకిన వంగ, టొమాటో మొక్కలను పీకివేసి వాటిని అంటించివేయాలి. తెగుళ్లుపట్టకుండా ప్రత్తివిత్తనాలను సంస్కరించుట

వ్యాధిసోకినతరువాత దానిని నివారించడానికి ప్రయత్నించడం కంటే వ్యాధి సోకకుండా ముందే నిరోధక చర్యలు తీసుకొనడం సరియైన పద్ధతి. ప్రత్తి పంటకు వచ్చే నల్లకొమ్ముతెగులు ప్రత్తివిత్తనాలద్వారానే వ్యాపిస్తుంది. ఈ తెగులు చాలా ప్రమాదకరమైనది ప్రత్తి విత్తనాలను చల్లుటకు ముందు "అగ్రోసాన్" మందుతో సంస్కరించినట్లయితే ఈతెగులు సోకకుండా అరికట్టవచ్చును. 20 పౌనులవిత్తనాలను సంస్కరించడానికి ఒకపౌన్సు "అగ్రోసాన్" మందు చాలును. విత్తనాలకు మందుపట్టించే పీపాలో విత్తనాలను పోసి వాటికి కావలసిన మందునుకూడ దానిలోవేసి పది నిమిషాల పాటు ఆ పీపాను తిప్పాలి. అప్పుడు విత్తనాలకు మందు చక్కగాపట్టుతుంది. అటువంటి పీపాలేనప్పుడు మట్టికుండలో విత్తనాలను, మందును పోసి, విత్తనాలకు మందుబాగా పట్టునట్లు అనేకపర్యాయములు తిప్పాలి. ఆ విధముగా మందు పట్టించిన విత్తనాలను ఎర్రమట్టితోగా, ఆవుపేడతోగాని కలిపి సులభముగా చల్లవచ్చును.

"అగ్రోసాన్" చాలా ప్రమాదకరమయిన విషం. దీనిని ఎంతో జాగ్రత్తగా వాడాలి. చేతితో దీనిని కాకకూడదు. విత్తనాలకు మందు పట్టించిన తరువాత చేతులను పరిశుభ్రముగా కడుగుకోవాలి. కమందును విత్తనాలకు పట్టించడానికి ఉపయోగించిన కుండను కడిగికూడా వేరేదేనికీ వాడమాడదు. మందు కలిపిన విత్తనాలను ధాన్యాన్ని నిలవచేయడానికి ఉపయోగించే గోనెసంచులలో పోయకూడదు. మందుతో కలిపిన ప్రత్తివిత్తనాలను ఎన్నడూ పశువులకు పెట్టకూడదు.

కొబ్బరి తోటలకు ఎరువులు

ఈమా

ఫోన్: నెం. 870 గ్రామ్స్: మెడికల్

కాకతీయ మెడికల్ కాలేజి

వరంగల్, (ఆంధ్రప్రదేశ్)

ఆంధ్రప్రదేశ్‌లో నివసించుచున్న అభ్యర్థులనుండి ఇంటిగ్రేటెడ్ ఎం. బి. బి. ఎస్. కోర్సు (శ్యాలవల్ ఖాళీలు) 2వ సంవత్సరములో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

యోగ్యతలు:-

పి. యు. సి. స్థాయిలో ఫిజిక్స్/కెమిస్ట్రీ/బాటనీ/జూలాజీలో ప్యాసయిన షరతునుబట్టి ఇంటిగ్రేటెడ్ ఎమ్ బి బి ఎస్ కోర్సుయొక్క రెండవ సంవత్సరములో ప్రవేశము పొందుటకు అభ్యర్థులు బి. ఎస్ సి. అండ్ ఎమ్. ఎస్ సి. ప్యాసయి వుండవలెను. II వ ఎమ్ బి బి ఎస్ పరీక్షకు హాజరగుటకు అనుమతి పొందేలోపు పి. యు. సి. లేక బి. ఎస్ సి డిగ్రీలో అట్టి సబ్జెక్టులు కలిగియుండని వారికి ఎమ్. బి. బి ఎస్ కోర్సు 5½ సంవత్సరముల కోర్సుయొక్క 2½ సంవత్సరములో ఆఖరులో (అనాటమి ఫిజియోలజీ) పరీక్ష జరుపబడును.

వయస్సు:— 31-10-65కు అభ్యర్థులు 17 సంవత్సరముల వయస్సు పూర్తి చేసి, 22 సంవత్సరముల వయస్సు పూర్తి కాకుండా వుండవలెను. వివరములకు రు. 4/- మణియార్డరు ప్రిన్సిపాల్, కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్‌కు పంపుచు ప్రాస్పెక్టసులు, దరఖాస్తు ఫారములు పొందవచ్చును. దరఖాస్తులు స్వీకరించే ఆఖరి తేది. 10-9-1965.

డాక్టర్ ఎస్. ఎస్. హుసేన్
ప్రిన్సిపాల్, ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ,
కాకతీయ మెడికల్ కాలేజి, వరంగల్.

ముఖ్య ప్రకటన

Govt. Handicrafts & Cottage Industries Emporium
Gunfoundry, Hyderabad

మా వద్ద ఈ క్రింద కనబరచిన సరుకులు సరిక్రొత్త డిజైనులలో వచ్చియున్నవి.

(1) పోచంపల్లి చీరెలు
(2) కొంగుబారు పిల్కు చీరెలు
(3) నారాయణపేట పిల్కు చీరెలు

దయచేసి ఒకసారి మా విక్రయశాల కరుదెంచి మీ అభిరుచుల కనుగుణముగా పై వాటిని కొనగలరు.

ప్రకటన టెలిఫోన్ సర్వీస్

బాకీవున్న టెలిఫోన్ బిల్లుల చెల్లింపునకు 1965 సెప్టెంబర్ నుండి తంతి కపాలాశాఖచే రిజిష్టర్డు నోటీసులు కాని లేక ఏ యితర రిమైండర్లుకాని జారీచేయబడవు.

బిల్లుపై పేర్కొన్న తేదీనుండి 15 రోజులలోపు అన్ని బిల్స్ చెల్లించవలెను. లేనియెడల ఏ విధమైన నోటీసు లేకుండా టెలిఫోన్ డిస్‌కనెక్టు చేయబడును. చందాదార్లు తమ బిల్సును సక్రమముగా చెల్లించి సర్వీసుకు ఎట్టి ఆటంకము కలుగకుండుటకు పాలకవర్గంలో సహకరించగలరు.

డిస్ట్రిక్టు మేనేజర్ టెలిఫోన్స్
హైదరాబాద్.

నేడే చూడండి! నేడే చూడండి!

శోభనాచల వారి:

"కీలుగుఱ్ఱం"

సంగీతం: ఘంటసాల

తా: ఎ. నాగేశ్వరరావు, అంజలీదేవి, రేలంగి, కనకం.

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

12 వ సంయుక్త వారం

పద్మనాభం సమర్పించు రేఖా అండ్ మురళీ అర్పు:

* దేవత * (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, పద్మశ్రీ నాగయ్య, నిర్మల, పద్మనాభం, గీతాంజలి, మాస్టర్ మురళి ఝాన్సీ డాన్, కంగర.

సాగర్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు. 2-15, 6-70, 9-30. — వాణి రిలీజ్

9వ సంయుక్త వారం

రాజలక్ష్మి ప్రొడక్షన్స్: వీరాభిమన్యు

తా. ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, శాంచన.

ప్రభాత్ - హైదరాబాద్
ఆటలు: 2-15, 5-45, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-45

మరియు

రాజరాజేశ్వరి వరంగల్ సుందర్ ఖమ్మంమెట్టు

రమేశ్ - నిజామాబాద్

బీహారులో యురేనియం మిల్లు

చతుర్థ ప్రణాళికా కాలంలో ఉత్పత్తి ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 31

ఉక్కు ఫ్యాక్టరీలకు నిలయమైన జెంషెడ్‌పూర్ (బీహారు రాష్ట్రం)కు 50 కి లో మీటర్లు తూర్పునగల జడుగుడా ఒకప్పుడు ప్రశాంతంగా, పందడి లేకుండా వుండేది. ఇప్పుడక్కడ భారత ప్రభుత్వ అణుశక్తి శాఖ యురేనియం ఫ్యాక్టరీని నిర్మించడంతో అక్కడ పెద్దపెద్ద భవనాలు, కర్మాగారాలతో చాలా సందడిగా వుంది. యురేనియం గనులనుంచి యురేనియంను వుత్పత్తి చేస్తున్నారు కూడ.

భారత అణు విద్యుచ్ఛక్తి కేంద్రాలకు ఇంధనముగా వుపయోగించే యురేనియంను గనుల నుంచి ఖనిజాన్ని వెలికితీయడానికి అనేకమంది కార్మికులుఅక్కడ పనిచేస్తున్నారు.

ఒక్కొక్కటి 200 మెగావాట్ల వుత్పత్తి సామర్థ్యం గల నాలుగు అణుశక్తి రియాక్టర్లను నెలకొల్పడానికి భారత ప్రభుత్వం పథకాలను ఆమోదించింది. రాజస్థాన్‌లోని కోటావద్ద నిర్మించబడుచున్న అణు విద్యుచ్ఛక్తి కేందంలో మరొక యూనిటును నిర్మిస్తారు. మద్రాసు రాష్ట్రంలో మహబలిపురానికి సమీపంలోగల కలవాక్కంలో మిగిలిన రెండు రియాక్టర్లు నిర్మిస్తారు.

రాజస్థాన్, మద్రాసులలోని అణు విద్యుచ్ఛక్తి కేంద్రాలు కలిసి 800 ఎలక్ట్రికల్ మెగావాట్ల విద్యుచ్ఛక్తిని నాల్గవ ప్రణాళికాంతానికి వుత్పత్తి చేయగలవు. ఈ నాలుగు రియాక్టర్లకు యురేనియం ఇంధనముగా వాడుక చేస్తారు.

జడుగుడాలో నుంచి యురేనియం నిలవలున్నాయి. నాణ్యంలోనూ, పరిమాణంలోనూ కూడ అవి వాసికెక్కినవి. యురేనియం ఖనిజాన్ని తీయడానికి అక్కడ గనులు త్రవ్వుతున్నారు. అక్కడ లభ్యమయ్యే యురేనియం ఖనిజాన్ని శుద్ధి చేయడానికి అక్కడ ఒక ప్రొసెసింగు మిల్లును సుమారు 43 మిలియన్ల రూపాయల అర్చుతో నిర్మిస్తున్నారు. విదేశ సహాయం ఏమాత్రం లేకుండానే భారత అణుశక్తి సంస్థ శాలూకు ఇంజినీర్ల అజ్మాయిషీక్రింద ఆ మిల్లు నిర్మించబడుతున్నది. అక్కడ అందుకవసరమైన భవనాలు నిర్మిస్తున్నారు. ఇది అన్ని హంగులూ కలిగివుండే ఫ్యాక్టరీ. భవనాల నిర్మాణం చాలవరకూ పూర్తయింది. యంత్ర పరికరాలకోసం ఆర్డరు యిచ్చారు. ఈ మిల్లు వచ్చే సంవత్సరం ప్రారంభంలో పనిచేయడం ప్రారంభిస్తుంది.

యురేనియం గనులలోనూ, యురేనియం మిల్లులోనూ పని చేసే సిబ్బంది వుండడానికి అక్కడ వసతి వాడ నిర్మిస్తున్నారు. ఆ వాడలో బ్యాంకు, పోస్టాఫీసు, ఆస్పత్రి, పాఠశాలలు, దుకాణాలు అన్నీ వుంటాయి. స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా అక్కడ ఒక బ్రాంచి కార్యాలయాన్ని తెరిచింది. ఈ మిల్లుకు ఉత్తరంగా 2 కిలోమీటర్ల దూరంలో వున్న ఒక చిన్న నదిపై బ్యారేజి నిర్మించి, వసతివాడకు, ఫ్యాక్టరీకి నీరు సరఫరా చేస్తారు. తాతానగర్—కలకత్తా రైలు మార్గంలో కొత్తగా నిర్మిస్తున్న ఒక రైల్వే స్టేషనునూ కలుపుతూ ఈబ్యారేజి మీదుగా రోడ్డు నిర్మించబడుతోంది.

మినర్వా - సికింద్రాబాద్

ప్రతిరోజు ఉ॥ 10-30 ఆట:

వదిన (తెలుగు)

తా: సావిత్రి, నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, కన్నాంబ.

రేట్లు: 40 పై, 80 పై రు. 1-20, రు. 1-60.

అంజలిలో

ప్రతిరోజు

ఉ॥ 10-30కు ప్రత్యేక ఆట

భలే రాముడు

(తెలుగు)

తా. సావిత్రి, నాగేశ్వరరావు, గిరిజ, రేలంగి.

రేట్లు: 40 పైసలు, 80 పైసలు, రు. 1-20, రు. 1-60.

చీటికి మాటికి దేశరక్షణ నిబంధనల ప్రయోగం

ప్రజాస్వామికానికి హానికరమని శ్రీ జయప్రకాశ్

కలకత్తా, ఆగస్టు 31

దేశరక్షణ నిబంధనల విచక్షణారహిత ప్రయోగం భారత ప్రజాస్వామిక భవనపునాదులనే హానికరమని చెబుతూ ఈవిధానాన్ని పునరాలోచించుకొమ్మని,సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

విచక్షణారహితప్రయోగాన్ని నిరసిస్తున్న మాజీ అటార్నీజనరల్ శ్రీ సెతల్‌వాడ్‌వంటి అసంఖ్యాక శాకుల ప్రకటనకు సమ్మతిసూచకంగా తాను ప్రకటన చేస్తున్నామని సర్వోదయ నాయకులు వివరించారు.

మామూలుపరిస్థితులలో, శాంతి భద్రతలరక్షణకు సరిపోయే చట్టాలుండగా, చీటికి మాటికి దేశరక్షణనిబంధనలను ప్రయోగించటం మనప్రభుత్వానికి అలవాటుగామారిందన్నారు.

నాగాలాండ్ శాంతిసమస్య

నాగాలాండ్ శాంతిసమస్యా పరిష్కార యత్నాలలో ఆశాజనకమైన పరిణామాలు వచ్చినట్లు శ్రీ జయప్రకాశ్ చెప్పారు. ఒకవంక శాంతి సమితి ప్రభుత్వానికి, మరొకవంక శాంతిసమితికి అజ్ఞాతనాగా నాయకులకూ మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయని. వీరు పి.టి.ఐ. విలేఖరితో ఇంటర్వ్యూలో చెప్పడంచారు.

అక్టోబరు 15వ తేదీన, కాల్పుల విరమణఒప్పందం అంతమవుతుందని, ఈలోపలే శాంతిసంప్రదింపులు ప్రారంభమవుతాయని చెబుతూ, కాల్పుల విరమణను మరికొంతకాలంపొడిగించమని శాంతిసమితి కోరనున్నట్లు ఆయన చెప్పడంచారు. .....

ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు పాలక ధర్మకర్తల సమావేశం

విజయవాడ, ఆగస్టు 31

ఆంధ్రగ్రంథాలయ ట్రస్టు ధర్మకర్తల సంఘ అవసర సమావేశము 24-8-65 వ తేదీ మంగళవారముఉదయం విజయవాడలోని శ్రీసర్వోత్తమ భవనమున జరిగినది.

ట్రస్టు అధ్యక్షులు శ్రీనాగినేని వెంకయ్యగారధ్యక్షత వహించిరి.

సభ్యులతో పాటు ప్రత్యేకాహ్వానం పైన పెదపాలెం, సేవాశ్రమ స్థాపకులు శ్రీ మేళ్ళచెర్వు వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి వెంటి కుటుంబరావు హాజరైనారు.

25 - 11 - 64 వ తేదీసమావేశం నాటినుండి ఇప్పటివరకు ట్రస్టువారంగా నడచిన కార్యక్రమాలను కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణముగారు సంగ్రహంగా వినిపించారు.

శ్రీహరి ఆదినేశువుగారుసవరించిన ప్రకారం గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి పరోక్షన విద్య - మొదటి పుస్తకాన్ని ప్రచురించుటకు సమ్మతించిన ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారక నిధి వారికి కృతజ్ఞతను తెలిపినారు.

ట్రస్టుకు కొన్న స్థలమునకు ధనసేకరణ విషయమై ఇంతవరకు జరిగిన, ఇకముందు జరుగవలసిన ప్రయత్నములను గురించి చర్చించినారు.

శ్రీ కొమ్మా సీతారామయ్యగారు ట్రస్టుకు దానం చేసిన భూమి కృష్ణానదిలో కలసిపోవుటచే దీనిని విడుదల పెట్టుటకు తీర్మానించినారు.

దురాక్రమణదారుల వింత విద్య

న్యూఢిల్లీ, ఆగస్టు 31

పోరాటంలో పాకిస్తాన్ సైనికాధికారులు మరణిస్తే, వారి తలలను ఖండించి తొలగించమని, దురాక్రమణదారులకు పాకిస్తాన్ ప్రభుత్వము ఆజ్ఞలిచ్చినట్లు తెలియవచ్చింది.

శ్రీనగరుకు ఉత్తరంగా ఉన్న ఒక ప్రాంతంలో జరిగినపోరాటములో 25 గురు శత్రువర్గంవారు మరణించారు, వీరిలో ఐదుగురి శిరస్సులు కనుపించలేదు. అవి ఖండించబడి, తొలగించబడినట్లుభావించబడుతున్నది.

శత్రుమూకలకు విశ్రాంతి నీయకుండా మన రక్షణ దళాలు పోరాడుతున్నాయి. దుండగులు పారిపోయి, అడవులలో కొండ గుహల్లో తలదాచుకొంటున్నారు.

నీటిని శుద్ధిచేసే సంచార యంత్రం

లండన్, ఆగస్టు 31

మురికినీటిని శుద్ధిచేయడానికి ఉపయోగపడే సంచార యంత్రాన్ని బిటనులో ఒకసంస్థ తయారుచేసినది. ఈ యంత్రాన్ని ఒకచోటునుంచి మరొకచోటుకు సులభముగా తీసుకువెళ్ళవచ్చు. అమర్చినతరువాత 20 నిముషాలలో పని ప్రారంభించుతుంది. ఈ యంత్రంలోని పరికరాలన్నీ వాటంతట అవి పనిచేస్తవి. నీటిని "రుచిచూచి" మంచినీళ్ళయితే నిలవచేయవలసిన చోటికి, మురికినీళ్ళయితే వేరేచోటికి పంపించే ఎలక్ట్రానిక్ పరికరంఉన్నది ఈ యంత్రంలో.



హైదరాబాద్-ఎ

గురువారం సెప్టెంబర్ 2

ఉ॥ 405.4 మీ (740 కిలోసై) 6-30 సుప్రభాతం, 6-40 ఆం-వా) 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రాంజలి (విజయవాడనుండి రిలే) 7-30 పి చెల్లప్ప 7-45 సంగీత శిక్ష 8-00 ఆ-వా, 8-15 హిం-వా, 8-30 విజయవాడవలె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 విజయవాడనుండి రిలే, 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు(ఉర్దూ), 1-30 చిత్రపథ్‌సే 1-50 తె-వా, 2-00 సుగం సంగీత్, 2-10 ఉ-వా, 2-30 విస్పార్ హుస్సేన్ ఖాన్ 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 గ్రామలక్ష్మి 6-00 పద్యపఠనం 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా, 7-15 విశేషాలు, ధరలు, వాతావరణము 7-30 చతురంగం (విజయవాడనుండి రిలే), 8-30 రేడియో న్యూస్‌రీల్ 8-45 విరామ సంగీతం, 8-50 పార్లమెంటులో నేడు 8-55 ప్రస్తుతాంశం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 "అనిసీలైన్" రూపకం (తెలుగు) 10-00 గంగూబాయ్ హంగల్, జనవరాజ్ రాజగురు 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ఉ॥ 89.42 మీ (3355 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే) 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 హైదరాబాద్ ఎ వలె, 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె 1-00 పి. చెల్లప్ప 1-30 హైదరాబాదు ఎ వలె, 2-10పి. చెల్లప్ప 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె, 8-30 ఎస్.ఎస్. శ్రీనివాసన్: వేణువు 8-50 హైదరాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-00 ఎస్. ఎస్. శ్రీనివాసన్:వేణువు 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 ఆం-వా, 6-45 భక్తిరంజని; 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రాంజలి 7-30 సంగీత శిక్షణ, 7-45 టి. ఆర్. సుబ్రహ్మణ్యం 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 హెచ్. రామచంద్రశాస్త్రి: వేణువు 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 లలిత సంగీతం, 12-15 వార్తలు-వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము, (హైదరాబాదు నుండి రిలే)1-00 హెచ్. రామచంద్రశాస్త్రి: వేణువు,1-30 వాద్య సంగీతం 1-40 హిం-వా 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-30 గ్రామలక్ష్మి (హైదరాబాదు నుండి రిలే) 5-50 బాలవిహార్ (హైదరాబాదునుండి రిలే) 6-00 పద్యపఠన (హైదరాబాదునుండి రిలే) 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశ, 6-30 వ్యావసాయిక విషయాలు (హైదరాబాదునుండి రిలే) 7-00 తె-వా, 7-15 విశేషాలు, (హైదరాబాదు నుండి రిలే) 7-30 చతురంగం 7-45 చిత్రతరంగిణి 8-00 వాద్యబృందం 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-45 విరామ సంగీతం 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం-వా, 9-15 ఆంగ్లంలో 9-35 విరామ సంగీతం 9-30 అనిసీలైన్ "రూపకం (తెలుగు) (హైదరాబాదు నుండి రిలే) 10-00 సంగీత రూపకములనుండి పాటలు "మార్కండేయ చరిత్రం" 10-30 ఆం-వా, 10-35 ప్రసార సమాప్తి.

.....—

మచిలీపట్టణం ఆర్. టి. సి. పనివారల సంఘం

మచిలీపట్టణం ఆగస్టు 31

స్థానిక ఆర్. టి. సి. పనివారల సంఘ వార్షిక సమావేశం ఆర్.టి.సి. ఉద్యోగులకు వేతనాలను సవరించాలని కోరింది. ఆర్. టి. సి. ఉద్యోగులకు ఇంటిఅద్దె అలవెన్సును ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల ఇస్తున్నవర్తితిలోనే వీరికిగూడా ఇంటిఅద్దెను చెల్లించాలనిగూడా ఈ సంఘము ఒక తీర్మానద్వారా కోరింది.

వాల్తేరు మండలములో దాచిన బియ్యము పట్టుబడి

విజయవాడ, ఆగస్టు 31

వాల్తేరు మండలానికి చెందిన ప్రత్యేక రైలొకటి నిల్చుంది. గత పక్షము రోజులలో లక్షన్నర రూపాయల విలువగల దాచిన ధాన్యాన్ని, బియ్యాన్ని పట్టుకొన్నారు.

వీటిలో విజయవాడలో పట్టుకొన్న 20 బస్తాలబియ్యం. గుడివాడలోని ఒకబియ్యంమిల్లులో పట్టుబడ్డ 270 క్వింటాల్లుధాన్యం, 820 క్వింటాల్లుబియ్యం, అమలాపురంలో ఒక వర్తకునివద్ద పట్టుబడిన 70 బస్తాల బియ్యం గోదావరినదితీరములో ఉన్న ఒకమిల్లులో 1500 వందలక్వింటాల్లు ధాన్యం, 600 క్వింటాల్లు బియ్యంకూడా చేరివున్నాయి.

— ....

పైకప్పులకు రబ్బరు తొడుగు!

దిల్లీ, ఆగస్టు 31

పైకప్పులకు సరిపడే రబ్బరు ఫిల్మును కొత్తదానిని నెదర్లాండ్స్‌లోని డచ్ రబ్బర్ కంపెనీవారు తయారు చేస్తున్నారు. దీనిని రకరకాల సైజులలో, వివిధ రకాల అవసరాలకు సరిపడేట్టు తయారు చేస్తున్నారు. చిన్న చిన్న ముక్కలూ వున్నాయి. పెద్దపెద్దవీ వున్నాయి. పైకప్పుకు దీన్ని రబ్బరు సొల్యూషన్‌తో అంటిస్తారు.

దీని అవసరం చాలా వుంటుందని అందరూ భావిస్తున్నారు. అందువల్లనే ప్రత్యేకమైన శ్రద్ధతో దీనిని తయారు చేయటం జరుగుతోంది. రకరకాలరసాయనాల సమ్మేళనంతో యిది మెరుగైన లాభదాయకంగా తయారౌతుంది.

— —

ఖమ్మంలో విజ్ఞానసమితి వార్షికోత్సవం

ఖమ్మం, ఆగస్టు 31

భారతీయ విజ్ఞానసమితి వార్షికోత్సవము 29 వ తేదీ సాయంకాలము వర్తకసంఘభవనములో జరిగెను. అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖరగుప్త నాటి ముఖ్యాతిథి. శ్రీ జటావల్లభుల పురుషోత్తమునకు సాగంతంపలికిరి. సమితి కార్యదర్శి శ్రీ యస్. తిరుమలరావు వార్షికనివేదిక సమర్పించిరి. గతసంవత్సరము అన్ని పండుగదినములలోను ఉపన్యాసములు, ఇతరకాలక్షేపములు జరుపబడినవని చెప్పిరి. ప్రాచీన భారతీయ విజ్ఞానమును రక్షించుకొనవలసిన యావశ్యకతనుగురించి శ్రీ పురుషోత్తంఉపన్యసించిరి. శ్రీ వి. యస్. పకాశరావువ దనసమర్పణ గావించిరి.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

31-8-1965

పెద్దజొన్నలు	75-00 76-00
పచ్చజొన్నలు	65-00 68-00
పసుపు	105-00 131-00
పెద్దకందులు	90-00 94-00
ఎర్రకందులు చిన్న	80-00 81-25
పెసర్లు	80 00 82-00
మినుములు	65-00 74-00
శనగలు	140-00 145-00
ఉలవలు	66-00 68-00
బెల్లం	35-00 55-00
నల్లజీలకర్ర	70-00 74-00
తయిదలు	52-00 55-00
మక్కజొన్నలు	50-00
మిర్చి	150-00 210-00
చింతపండు	170-00 230-00
ఉల్లిగడ్డ	16-00 25-50
గోధుమలు	120-00 130-00
ఎర్రగోధుమలు	105-00 109-00
మక్కగోధుమలు	110-00 117-00
కుసుమలు	82-00 85-00
తెల్లనువ్వులు	150-00 180-00
ఇలాతివ॥ చిన్నది	131-00 134-00
.. .. పెద్దది	162-00 165-00
ఆముదాలు	88-00 92-00
పల్లిగింజలు	60-00 61-00

.... —

నగరంలో నేడు

శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయము సుల్తాన్ బజార్‌లో, 1-9-65 నాడు సాయంకాలము 6-30 గంటలకు భాషానిలయ స్థాపనదినోత్సవము జరుగును. అధ్యక్షులు: అర్థిక మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డిగారు. ఉపన్యాసకులు: శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు, శ్రీ ముదిగొండవీరభద్రశాస్త్రిగారు, ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు.

14 వ మహత్తరమైన వారం!

జగపతి పిక్చర్స్:

అంతస్తులు

దర్శకత్వం: వి. మధుసూదనరావు

నిర్మాత: వి. రాజేంద్రప్రసాద్ BSC

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—వాణి రిలీజ్

నేటి రాత్రి

బాబూ మూవీస్:

మంచి మనసులు

నిర్మాత: సి. సుందరం దర్శకుడు: ఆదుర్తి

సంగీతం: కె. వి. మహాదేవన్

తా: నాగేశ్వరరావు, సావిత్రి, జానకి, వాసంతి, రంగారావు, సూర్యకాంతం, నాగభూషణం.

ఢిల్లీ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

—శ్రీ ఫిలిమ్స్

4 వ సంయుక్త వారం

అసమానమైన కుటుంబ వినోదచిత్రం

గంగా చిత్రా సమర్పించు:

చాంద్ ఔర్ సూరజ్

తా: అశోక్‌కుమార్, ధర్మేంద్ర, నిరూపరాయ్, తనూజ, ధుమల్, సజ్జన్, అనిత్‌సేన్, జానీవిస్కీ, మధుమతి.

నిర్మాత, దర్శకుడు దులాల్ గుహ

సంగీతం: సలీల్ చౌధరి

రాయల్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30

-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రాణాన్ని చైతన్యం చేసే సంగీతం, హృదయంగమమైన యెన్నెన్నో పాటలు.....!
శ్రావ్యమైన పాటలు: కన్నుల పండువైన నృత్యాలతో ఉల్లాసాన్నిచ్చే ఉత్తమ చిత్రం.

ఎస్. ముఖర్జీస్ ప్రొడక్షన్స్:

లీడర్

(టెక్నికలర్ & ఫిల్మాలయా సోఫ్)

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, జయంత్, నజీర్ హుసేన్, మెర్లిన్, మోతిలాల్.

నిర్మాత:	దర్శకత్వం:	సంగీతం:
ఎస్. ముఖర్జి	రామ్ ముఖర్జి	నౌషాద్
నౌరంగ్ హైదరాబాద్	కమల్ హైదరాబాద్	అజంతా సికింద్రాబాద్

శనివారం వరకు ప్రతిరోజు 4 ఆటలు:
ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మనోహర్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు ప్రకాష్ గుల్బర్గా హబీబ్ నాందేడ్ విజై బాన్సూర్

శాంతి టాకీస్ లో రద్దు చేయబడినవి.

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

నేటి ప్రపంచ సమస్యలకు సరైన సందేశాన్నిచ్చే మహోజ్వల కావ్యాలిక.

ఎ. జి. ఫిలిమ్స్:

* మహాభారత్ *

(ఈస్ట్‌మన్ కలర్)

తా: ప్రదీప్‌కుమార్, పద్మిని, దారాసింగ్, అభిభట్టాచార్య, మన్‌హర్ దేశాయ్, తివారి, సప్రు, అరవింద్, రాజ్ ప్రకాష్, జీవన్, రాజ్‌కుమార్, మారుతి, టైగర్ జోగిందర్ సింగ్, జానీవిస్కీ, అనూప్‌కుమార్.

దర్శకత్వం:	సంగీతం:	పాటలు:
బాబూభాయ్‌మిస్త్రీ	చిత్రగుప్త	భరత్‌వ్యాస్

అశోక్	అలంకార్
హైదరాబాద్	సికింద్రాబాద్
ప్రతిరోజు 4 ఆటలు: 11-15, 2-45, 6-15, 9-30	ప్రతిరోజు 3 ఆటలు: 8-00, 6-15, 9-30

మరియు రీగల్—బారంగాబాద్

—విజయా రిలీజ్

పంచాయతీరాజ్ పరిశీలనకు రాజస్థాన్ ప్రతినిధివర్గం

హైదరాబాదు, ఆగస్టు 31

పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థా పరిశీలనకు రాజస్థాన్ మంత్రులు, అధికారులువచ్చారు. వీరు హైదరాబాదు జిల్లా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ప్రణాళికా మంత్రి శ్రీ మాథుర్, రెవెన్యూ మంత్రి శ్రీ అర్య, ఉప మంత్రి శ్రీ పదోర్న ఇత్యాది ప్రముఖులు ఈ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

జిల్లాపరిషత్ పనిచేసే పద్ధతులను వివరంగా తెలుసుకున్నారు.

నేరెడిమెట్టులో పాఠశాల భవన ప్రారంభోత్సవం

హైదరాబాదు, ఆగస్టు 31

హయాత్‌నగర్ పంచాయతీ సమితి ప్రాంతములోని నేరెడిమెట్టు గ్రామములో పాఠశాలా భవనానికి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ భోజిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ పాఠశాల భవనానికి మూడు ఎకరాల స్థలాన్ని మల్కాజ్‌గిరి పంచాయతీ అధ్యక్షులు శ్రీ మధుసూదనరెడ్డి దానం చేశారు.

భవన నిర్మాణానికి గ్రామస్తులు శ్రమదానం చేశారు.

శాసనసభ్యురాలు శ్రీమతి సుమిత్రాదేవి సభలో ఉపన్యసించారు. శ్రీ మధుసూదనరెడ్డి వందన సమర్పణ చేశారు.

విద్యుచ్ఛక్తి రంగంలో భారత-సోవియట్ సహకారం

న్యూఢిల్లీ ఆగస్టు 28

కొలది సంవత్సరాలుగా ఉష్ణ జల విద్యుదుత్పత్తి కేంద్రాల నిర్మాణంలో సోవియట్ యూనియన్ భారత దేశానికి సాంకేతిక సహాయం చేస్తోంది.

మొదట నైవేలీలో నిర్మింపబడే ఉష్ణ విద్యుత్ కేంద్రానికి సహాయం చేయడమే మా పనిగావుండేది. దానిలో రెండున్నర లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే మొదటి యూనిట్ నిర్ధుడు పూర్తి అయి పని ఆరంభించింది. ఇప్పుడా కేంద్రపు ఉత్పాదనశక్తి మరొకన్నర కిలోవాట్లకు పెంపబడుతోంది. అందులో 60వేల కిలోవాట్లు యీ ఆగస్టులో గాని సెప్టెంబరులో గాని పని ఆరంభిస్తాయి. నైవేలీ విద్యుత్ కేంద్రపు ఉత్పాదన శక్తిని భవిష్యత్తులో రెండు లక్షల కిలోవాట్లకు పెంచాలని అనుకుంటున్నారు. అందుకోసం ఇటీవలనే ఒక ఒప్పందంపై సంతకాలు కూడా జరిగాయి. నైవేలీ కేంద్రపు మూడవ విభాగానికి శాలవసిన యంత్రాలు 1966-68ల మధ్య సప్లయి చేయబడతాయి.

ప్రస్తుతం సోవియట్ సాంకేతిక సహాయంతో భారతదేశంలో మొత్తం 27 లక్షల కిలోవాట్ల ఉత్పాదన శక్తిగల ఉష్ణజల విద్యుత్ కేంద్రాలు నిర్మింపబడుతున్నాయి.

నైవేలీలోపాటు ఓఖాలో, రెండున్నర లక్షల కిలోవాట్ల ఉత్పాదన శక్తిగల ఉష్ణవిద్యుత్ కేంద్ర నిర్మాణంలో కూడసోవియట్ యూనియన్ భారతదేశానికి సహాయం చేస్తోంది. ఆ కేంద్రంలో 5 వేల కిలోవాట్ల ఉత్పాదనశక్తిగల మొదటి యూనిట్ ఈ సంవత్సరానికి పని ప్రారంభిస్తుంది. అదే సమయంలో సోవియట్ సహాయంతో, కోర్బా, ప్రతాపు హద్దు ఆగజ్ విద్యుత్ కేంద్రాలు నెలకొల్పబడతాయి. కోర్బాలో 2లక్షల కిలోవాట్ల ఉత్పాదనశక్తి గల కోర్బా విద్యుత్ కేంద్ర నిర్మాణం ప్రారంభదశలో వుంది. దానిలో మొదటి యూనిట్ 1963 ఆరంభంలో పని చేయడం మొదలు పెడుతుంది. ప్రతాపులోని విద్యుత్ కేంద్రనిర్మాణం రెండు దశలలో జరుగుతుంది. మొదటి విభాగం 1లక్ష కిలోవాట్లను రెండవ భాగం 2లక్షల కిలోవాట్లను ఉత్పత్తి చేస్తాయి. మొదటివిభాగం ఇప్పుడు నిర్మాణంలో వుంది. ఈ సంవత్సరాంతానికి అది పని ప్రారంభిస్తుంది.

1లక్ష కిలోవాట్ల ఉత్పాదన శక్తిగల హద్దు ఆగజ్ ఉష్ణవిద్యుత్ కేంద్ర నిర్మాణ ఇప్పుడు ప్రాథమిక దశలో వుంది. ఇది 1966 ఆఖరునగాని 1967 ఆరంభంలో గానిపనిచేయడం మొదలు పెడుతుంది.

బొగ్గులో నిర్మింపబడే 6లక్షల కిలోవాట్ల ఉత్పాదన శక్తిగల జల విద్యుత్ కేంద్రం మొదటివిభాగం 1966 ఆరంభంలో పనిచేయ నారంభిస్తుంది.

సోవియట్ సాంకేతిక సహాయంతో నిర్మింపబడే రెండవజలవిద్యుత్కేంద్రం మెట్టూరుసారంగపుజలవిద్యుత్కేంద్రం దాని ఉత్పాదక శక్తి 2 లక్షల కిలోవాట్లు. దాని మొదటి యూనిటు ఆగస్టు 16 వ తేదీన పని ఆరంభించింది.

భారతదేశంలో నిర్మింపబడే విద్యుదుత్పత్తి కేంద్రాలకు సోవియట్ యూనియన్ చేసే సహాయం ఏమిటి? ఆ యా ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక డిజైనులను, యంత్రాలను నెలకొల్పడానికి సంబంధించిన వివరాలను సోవియటు నిపుణులు తయారు చేసియిస్తారు. ఆకార్యక్రమాన్ని ఎలా అమలుజరుపాలో భారతీయ నిపుణులు ఒకప్లాను తయారు చేస్తారు. ఆవిద్యుత్ కేంద్రాల నిర్మాణం, యంత్రాలను నెలకొల్పడమూ భారతీయులే నిర్వహిస్తారు.

ఆ విద్యుత్కేంద్రాలకు శాలవసిన సాంకేతిక పరికరాలనూ, కొని నిర్మాణ పరికరాలనూ, సోవియటు యూనియన్ సప్లయిచేస్తుంది. భారతదేశములో నిర్మింపబడే విద్యుత్కేంద్రాలకు శాలవసిన యంత్రపరికరాలను తయారుచేసి ఇచ్చే ముఖ్యమయిన సోవియటి కర్మాగారాలు ఇవి: లెనిన్‌గ్రాడ్‌లోని లోహకర్మాగారం- ఇది టర్బయినులను తయారుచేసి యిస్తుంది. లెనిన్‌గ్రాడ్‌లోని మరొక కర్మాగారం- జల విద్యుత్కేంద్రాలకు, ఉష్ణవిద్యుత్కేంద్రాలకూ జనరేటర్లను తయారుచేసి యిస్తుంది. తగన్‌రోగ్ బాయిలర్ కర్మాగారం, బాయిలర్‌లను తయారు చేసి యిస్తుంది. ఇవేగాక ఇంకా అనేక సోవియటు ఫ్యాక్టరీలు, రకరకా పరికరాలను తయారుచేసి ఇస్తాయి.

భారత దేశంలో సోవియటు సహాయంతో నిర్మింపబడే విద్యుత్కేంద్రాలన్నిటిలోనూ సోవియటు నిపుణులు వచ్చి పనిచేస్తున్నారు. నిర్మాణ కార్యకలాపాలలో సాంకేతిక సహాయంచేస్తున్నారు. యంత్రాలను నెలకొల్పడంలోనూ. వాటిచేత పనిని చేయించడంలోనూ భారతీయ నిపుణులకు సలహాలనిస్తున్నారు. ఈవిధంగా ఓఖాలో విద్యుత్కేంద్ర నిర్మాణంలో 80 మంది సోవియటు విద్యుచ్ఛక్తి నిపుణులు పనిచేస్తున్నారు. కోర్బావిద్యుత్కేంద్రనిర్మాణంలో 40మంది సోవియటుఇంజినీర్లూ, సాంకేతిక నిపుణులూ పనిచేస్తున్నారు.

సోవియటు నిపుణులు తమకున్న విజ్ఞానాన్ని అనుభవాన్ని అంతా భారతీయ మిత్రులకు అందజేస్తున్నారు. వారికి శాలవసిందల్లా ఒక్కటే. భారతీయ మిత్రులు తమదేశానికి వేడెక్కే అవసరమయిన విద్యుచ్ఛక్తి కోసం ఎంత త్వరగా వీలయితే అంతత్వరగా విద్యుత్కేంద్రాలను నిర్మించుకొని వాటిచేత పనిచేయించుకోడం, భారతదేశం తన స్వంత విద్యుత్ పరిశ్రమను నిర్మించుకొని తక్కువ ఖర్చుతో ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడే ఆటోమాటిక్ బాయిలర్ పద్ధతిని లండన్‌లో రూపొందించినారు. ఈ ఆటోమాటిక్ పద్ధతిలో ఉపయోగించే కొత్తరకం బాయిలర్లు మామూలు బాయిలర్ల బరువులోనూ, పరిమాణంలోనూ సగం ఉంటవి. మామూలు బాయిలర్లకంటే ఇవి బాగా పనిచేస్తవంటున్నారు.

ఎలెక్ట్రానిక్స్ పరిమాణాన్ని, ట్రాన్సిస్టర్లు తగ్గించి వివిధపరికరాలూ తక్కువ ప్రయోజనకరంగా పనిచేసినప్పటికీ యీ కొత్తరకం బాయిలర్లు కూడా మామూలు బాయిలర్లకంటే ప్రయోజనకరంగా పనిచేస్తవని అంటున్నారు.

కొత్తరకం బాయిలర్లు

లండన్, ఆగస్టు 31

పరిశ్రమలకూ, ఇతరపనులకూ అవసరమయ్యే ఆవిరిని తక్కువ ఖర్చులో ఉత్పత్తి చెయ్యడానికి ఉపయోగపడే ఆటోమాటిక్ బాయిలర్ పద్ధతిని లండన్‌లో రూపొందించినారు. ఈ ఆటోమాటిక్ పద్ధతిలో ఉపయోగించే కొత్తరకం బాయిలర్లు మామూలు బాయిలర్ల బరువులోనూ, పరిమాణంలోనూ సగం ఉంటవి. మామూలు బాయిలర్లకంటే ఇవి బాగా పనిచేస్తవంటున్నారు.

ఎలెక్ట్రానిక్స్ పరిమాణాన్ని, ట్రాన్సిస్టర్లు తగ్గించి వివిధపరికరాలూ తక్కువ ప్రయోజనకరంగా పనిచేసినప్పటికీ యీ కొత్తరకం బాయిలర్లు కూడా మామూలు బాయిలర్లకంటే ప్రయోజనకరంగా పనిచేస్తవని అంటున్నారు.

పది మాసాలలో ఎనిమిది వేల కేసులు

విజయవాడలో విచారణ

విజయవాడ, ఆగస్టు 31

ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా సంచార న్యాయ స్థానాన్ని విజయవాడలో గత సంవత్సరము అక్టోబరు 9వ తేదీన యేర్పాటు చేశారు. దానికి శ్రీ గోరపాటి వెంకట సీతారామచంద్ర ప్రసాదు గౌరవ ప్రత్యేక ప్రధమశ్రేణి న్యాయాధికారిగా నియమించారు. ప్రసాద్ యీ నెల 18వ తేదీ వరకు విజయవాడ పోలీసువారు దాఖలు చేసిన 8 791 కేసులను విచారించారు. యీ కేసులలో మొత్తము 551 మంది నేరస్తులు జైలుకు వెళ్లారు. రూ. 24,984,65 పైసలు జరిమానా రూపములో వసూలు అయ్యాయి.

ఈ కేసులలో ముఖ్యంగా రోడ్ నిబంధనల అతిక్రమణ నేరాలే ప్రాధాన్యం వహిస్తాయి. పది నెలల వారము రోజుల స్వల్ప వ్యవధిలో సుమారు 8000 లకు పైగా కేసులు విచారణకు వచ్చాయంటే యిక్కడి రోడ్ నిబంధన అతిక్రమణలు యెంత హెచ్చుగా వున్నాయో విదితమవుతుంది. విజయవాడలో యీ రకం నేరాల సంఖ్య తగ్గుచున్నట్లే భావిస్తున్నారు. కాని వాటి ఉనికాని, యీనాటి తగ్గించటానికి న్యాయవిచారణలో మరింత ముందంజ వేయటానికి మొబైల్ వేన్ ఉండడము అత్యావశ్యకమని భావిస్తున్నారు. అంతేకాదు, మేజిస్ట్రేటుకు మరికొన్ని అధికారాలు కూడా కల్పించవలసిన అవసరం వున్నది.

గాంధీజీ శతవార్షికోత్సవ జాతీయ సంఘ సమావేశం

అహింసాతత్వం గురించి రాష్ట్రపతి ప్రస్తావన

న్యూఢిల్లీ, ఆగస్టు 31

గాంధీ శతవార్షికోత్సవముల జాతీయ సంఘపు ప్రథమ సమావేశములో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ తత్వం ప్రకారము 'అహింస' అనగా ఎల్లప్పుడూ అన్ని పరిస్థితులలో బలప్రయోగ రాహిత్యముకాదని ఉద్ఘాటించారు. గాంధీజీ ఎల్లప్పుడూ చెడ్డను పిరైనంతవరకు ప్రేమతో జయించుటకు ప్రయత్నించవలెనని లేని యెడల బలప్రయోగము చేయవలెనని నొక్కివక్కాణించెడివారని ఆయన అన్నారు.

1969 సంవత్సరములో రానున్న గాంధీజీ శతవార్షికోత్సవములను జరిపించుటకు కేంద్ర ప్రభుత్వము 52 మంది సభ్యులతో కూడిన ఒక సంఘమును ఏర్పాటు చేసింది.

గాంధీజీ మన దేశమునకే కాక విశ్వమానవ కల్యాణమునకు పాటుపడిన వ్యక్తిగాన ఆ మహాత్ముని ఉత్సవములు మన దేశములోనే కాక ప్రపంచములో ఇతర దేశములలో కూడా జరిపించుటకు ఏర్పాట్లు చేయబడునని కేంద్ర విద్యా శాఖా మంత్రి శ్రీ యం. సి. చాగ్లా ఈ సమావేశములో తెలియజేశారు.

ఈ జాతీయ సంఘమునకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నాయకత్వము వహిస్తారు. ఈ సంఘములో ఉపరాష్ట్రపతి, కేంద్ర మంత్రులు రాష్ట్రముఖ్య మంత్రులందరు, కాంగ్రెసు అధ్యక్షుడు, గాంధీజీకి సన్నిహితులుగా ఉండిన శ్రీ రాజగోపాలాచారి, ఆచార్యకృపాలని, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కొందరు ప్రముఖ పార్లమెంటు సభ్యులు, సభ్యులుగా ఉంటారని ఆయన చెప్పారు.

ఈ సంఘము వారు తమ సంఘమునకు డాక్టర్ జాకీర్ హుసేన్‌ను వైస్ చైర్మన్‌గాను, శ్రీ ఆర్. ఆర్. దివాకర్‌ను కార్యదర్శిగా నియమించుకొన్నారు.

కొని ఆర్థికంగా స్వతంత్ర దేశం కావడానికి సహాయపడాలని సోవియటు యూనియన్ హృదయ పూర్వకంగా కోరుతోంది

(సోవాస్తి వార్తాసంస్థ)

లేఖావళి

రామంతపూర్‌కు ఆర్.టి.సి. బస్సులు

అయ్యా!

హైదరాబాద్ నగరమునకు సమీపమునగల రామంతపూర్‌లో జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కాదాపు అయిదుసంవత్సరాలక్రితము నెలకొల్పినారు. కాని యింతవరకూ ఆ సంస్థ విద్యార్థుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి పాలిటెక్నిక్ వరకు ఎటువంటి బస్సుల సౌకర్యము ఏర్పరచబడలేదు. కోఠి నుంచి చాదర్‌ఘాటు మీదుగా రామంతపూర్ పాలిటెక్నిక్‌కు ఉదయము సాయంకాలము విద్యార్థుల సంఖ్యనుబట్టి ఆర్.టి.సి. బస్సులు నడపాలని కోరుతున్నాను. ముఖ్యముగా పాలిటెక్నిక్‌లో చదివే విద్యార్థులలో మూడుపాళ్ళ విద్యార్థులు హైదరాబాద్ నుండే వెళ్ళుతుంటారు.

ఇట్లు

యన్. శ్రీరాములు

హైదరాబాద్

డీసెల్ ఆయిల్ పైపన్ను రద్దుకై అభ్యర్థన

హైదరాబాదు, ఆగస్టు 31

ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ సి. బాలిరెడ్డి, వ్యవసాయ కార్యకలాపాలకు ఉపయోగించు డీసెల్ ఆయిల్‌పై పన్నులు రద్దు చేయవలెనని ప్రభుత్వమును అభ్యర్థించారు. రైతులకు డీసెల్ ఆయిల్ వారికి శాలవసినంత సరఫరా చేయుటకు తగు ఏర్పాట్లు జరుగవలె నని సూచిస్తూ ఇది జరగని పరిస్థితులలో అధికాహారోత్పత్తి ఉద్యమము బట్టి మాటలతోనే కలిచిపోవునని వ్యక్తపరిచారు.

కృష్ణాజిల్లానుండి బియ్యం సరఫరా

మచిలీపట్టణం, ఆగస్టు 31

కృష్ణాజిల్లానుండి ఆగస్టు మొదటి వారములో 8765 టన్నుల ఉప్పుడు బియ్యంకేంద్రకు, 870 టన్నులబియ్యం హైదరాబాదుకు, 25 టన్నులుమైసూరుకు పంపబడినవి. ఇవేగాక అనంతపురం జిల్లాకు, కేరళ, మైసూరు రాష్ట్రాలకు 80 వాగన్‌ల బియ్యాన్ని పంపవలసి ఉన్నది.

ఉత్తర బిహార్ జిల్లాల్లో వరద నష్టాలు

పాట్నా, ఆగస్టు 31

ఉత్తర బిహార్‌లోని దర్భాంగా, ముజఫర్‌పూర్, పూర్ణియా జిల్లాల్లో 1788 చదరపు మైళ్ళమేరలో 10.21 లక్షల జనాభాగల బాదాపు రెండువేల గ్రామాలు వరదలకు నష్టపడినట్లు శాఖాధికారులు తెలుస్తున్నది. 20వేల ఎకరాల్లోని పంటకూడా దెబ్బతిన్నది.

ఎలెక్ట్రిక్ మోటారుకారు

లండన్, ఆగస్టు 31

నాలుగుమైళ్ళ ప్రయాణానికి ఒక పెన్నీ లోపు ఖర్చయ్యే ఎలెక్ట్రిక్ మోటారుకారుతో బ్రిటన్‌లో ప్రయోగాలు చేస్తున్నారు. మాంచెస్టర్‌లో అసోసియేషనుచెందు ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ నిర్మించిన బ్రిటిష్ మోటార్ కార్పొరేషన్ మిని ప్రయోగ్ మోటారు కారులోని ఇంజన్‌ను తీసేసి దాని స్థానములో 96 వోల్టు మోటారును అమర్చినారు. ఈమోటారుకారుపోయే అధిక వేగం గంటకు 40 మైళ్ళు. ఇందులో అమర్చే బ్యాటరీ బరువు టన్నులో మూడో వంతు ఉంటుంది. మోటారు గారు బరువు ఒకటన్ను కంటే కొంచెం యెక్కువ ఉంటుంది.

తాడేపల్లిగూడెంలో జూద గాండ్రపై పోలీసుదాడి

హైదరాబాద్, ఆగస్టు 31

పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ గురుస్వామి నాయకత్వాన తాడేపల్లిగూడెం పోలీసువారు బ్రాహ్మణగూడెం, నిడదవోలులోని జూదగాండ్రుండు ప్రదేశములపై దాడి చేసి జూదము చట్టము క్రింద నేరము చేసినవారిని 10 మందిని పట్టుకొన్నారు. చీట్లపేకలను జూదగాండ్రుపయోగపరచు తదితర వస్తువులను కూడా వీరు పట్టుకొన్నారు.

అక్షరకంగని ప్రమాదంలో ముగ్గురి మృతి

రుమ్రిమిలియా(బిహార్), ఆగస్టు 31

కోడర్మా రిజర్వుఅడవి ప్రాంతంలో గల ఒక అభ్రకం గనిలో మట్టి కూలి పడి ముగ్గురు సజీవముగా పూడ్చుకొని పోయారు. గతశనివారము ఈ సమాచారం అందగానే పోలీసులు వెళ్ళి అశవాలను వెలికితీసి పోస్టుమార్టమ్‌కై ఆస్పత్రికి పంపారు.

ప్రకటన నెం. 24 (1965-66)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

గ్రూప్ IV సర్వీసులు (ఎస్.ఎస్.ఎల్.సి. స్థాయి) పరీక్ష, 1965

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ అడిషియల్ మినిస్టీరియల్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ సబార్డినేట్ సర్వీసులోని పదవులకు నియామకం.

దిగువ నుదాహరించిన పదవులలో పేరుగా నియామకమునకు 1965 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్‌చే నిర్వహించబడు ఎస్.ఎస్.ఎల్.సి. స్థాయి పోటీ పరీక్షలో ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుచున్నవి:-

1) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ అండ్ అడిషియల్ మినిస్టీరియల్ సర్వీసులలోను మరియు ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అండ్ అకౌంట్స్ సబార్డినేట్ సర్వీసులలో లోవర్ డివిజన్ గుమాస్తాలు.

(ఎ) సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలసినవి మరియు

(బి) సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించనవసరం లేనివి.

2) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, అడిషియల్ మినిస్టీరియల్ అండ్ సెక్రెటేరియట్ సర్వీసులలో టైపిస్టులు - స్టెనోటైపిస్టులు.

వయస్సు: 1-7-1965కు పూర్వపు హైదరాబాదు రాష్ట్రములో 15 సంవత్సరముల నివాసము కలిగియుండనట్టి అభ్యర్థులు 17 సంవత్సరములు పైగా 25 సంవత్సరములలోపు మరియు పూర్వపు హైద్రాబాదురాష్ట్రములో 15 సంవత్సరముల నివాసము కలిగినట్టి అభ్యర్థులు 17 సంవత్సరములుపైగా 30 సంవత్సరములలోపు వయస్సు కలిగియుండవలెను.

షెడ్యూల్డు తరగతులు, షెడ్యూల్డు జాతులు లేక వన్య ప్రాంతపు కొండజాతుల అభ్యర్థుల విషయంలో క్రమానుగతంగా 5 సంవత్సరముల ఉన్నత వయఃపరిమితి హెచ్చించబడును.

విద్యాయోగ్యతలు: వివిధ సబ్జెక్టులలో నిర్ణీతమైన మార్కుల శాతము పొంది శాలేజ కోర్సుకు అర్హతతో ఎస్.ఎస్.ఎల్.సి. లేక హెచ్.ఎస్.ఎల్.సి. లేక పూర్వపు హైదరాబాదు రాష్ట్రపు హెచ్.ఎస్.సి. I లేక II తరగతిలో ప్యాసు (కంపార్టుమెంటల్ కాకుండా) లేక మద్రాసు, ఆంధ్ర, ఉస్మానియా యూనివర్సిటీల మెట్రిక్యులేషన్‌లో ప్యాసు లేక ఎస్.ఎస్.ఎల్.సి, హెచ్.ఎస్.ఎల్.సి లేక హెచ్.ఎస్.సి. (కంపార్టుమెంటు) ప్యాసయి వుండవలెను. లేక "అభ్యర్థులకు సూచనలు మొదలగు" అనెక్చర్ I లో పేర్కొన్న ప్రకారం ఇతర సమానమైన యోగ్యతలు.

శాశ్వాతిక ప్రభుత్వోద్యోగులు, సివిల్ సప్లయీస్ శాఖలో కొనసాగించబడుచున్న లేక తీసివేయబడినట్టి వారు, వార్ సర్వీసు పొందినవారు (ఐ.ఎన్.ఎ. వ్యక్తులతోసహా) మాజీ సైన్యాధికారులు, ప్రభుత్వోద్యోగులు, రక్షణశాఖయొక్క తీసివేయబడిన సివిలియన్ వ్యక్తులు, కేంద్ర ప్రభుత్వ రేషనింగ్ అండ్ సప్లయీస్ శాఖలనుండి తీసివేయబడిన ఉద్యోగులు, సంస్థానముల రద్దు ట్రిబ్యునల్స్ (విజయనగరం, చిత్తూర్) తీసివేయబడిన ఉద్యోగులు క్రమపద్ధతులపైన రాష్ట్ర ప్రభుత్వపు సర్వీసులోవున్న వ్యక్తులు, తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన శాండిలీకులు, బంగారం కంట్రోలువల్ల నిరుద్యోగులైనట్టి బంగారు నగలు తయారు చేయుట లేక నిర్మాణ చేయునట్టి వ్యక్తులకు వయస్సు విషయంలో కొంత తగ్గింపు గలదు. పాకిస్తాన్ శాండిలీకులు, ఆర్మీ, నావి, ఏర్ ఫోర్స్‌లనుండి విరమించబడినట్టి వ్యక్తుల విషయంలో వయస్సు, విద్యాయోగ్యతలలో కొన్ని తగ్గింపులు ఆమోదించబడును. పూర్తి వివరములకొరకు కమీషన్ యొక్క "అభ్యర్థులకు సమాచారం"ను పరిశీలించవచ్చును.

కమీషన్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది 30-9-1965.

రుసుము: చెల్లించవలసిన ఫీజు రు. 10/- వార్ సర్వీసు (ఐ.ఎన్.ఎ. వ్యక్తులతోసహా) మరియు షెడ్యూల్డు తరగతులు, జాతులు, కొండజాతులకు రుసుము వినాయింపు గలదు.

పూర్తి వివరములు మరియు దరఖాస్తుఫారమును కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ హైదరాబాద్‌నుండి వదవి పేరు పేర్కొనుచు వ్రాతపూర్వకమైన రిక్విజిషన్ పైన పొందవచ్చును. రిక్విజిషన్ వెంట, అసిస్టెంట్ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ హైదరాబాద్‌కు చెల్లించునట్టి 50 పైసలు బాస్టు ఇండియన్ పోస్టల్ ఆర్డరు మరియు 20 పైసల స్టాంపుతో స్వంత అడ్రసు కలిగి 25 సెం.మీ × 10 సెం.మీటర్ల పైజు కవరు జతపరుచవలెను. సక్రమమైన పద్ధతిలోలేని రిక్విజిషన్లు పరిశీలించబడవు.

జి. సత్యనారాయణ,

సెక్రెటరీ.

చీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు, సికింద్రాబాదు, ఉత్తరువు ప్రకారము

(కె. నీలాదిరావు అడ్వొకేటు, రిసీవరు-కమీషనర్)

O. S. No. 18/62

కీ॥ శే॥ నవాబు సాజిదుయార్ జంగ్ వారి మర్హీలు - భవంతులు పత్తర్‌గట్టి, హైదరాబాద్.

సెప్టెంబరు 1965 ఉదయం 11 గంటలకు

గొప్ప వేలం (హర్రాజు)

విడివిడిగా లేక అన్నీ కలిపి కూడే అవకాశం

సంప్రదించండి:

మెసర్స్ మోడరన్ ప్రభుత్వ బోనఫైడ్ పబ్లిక్ అక్షనీర్స్,

హిమాయత్‌నగర్ - హైదరాబాద్-29

ఆఫీసు ఫోన్: 32795 ఇంటి ఫోన్: 45282

ది మేడిచల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్

కాలూకా మేడిచల్ జి॥ హైదరాబాద్

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునదేమనగా హైదరాబాద్ జిల్లా మేడిచల్ తాలూకా మేడిచ్ గ్రామనివాసి శ్రీ మొహమ్మద్ జాఫర్‌గారి కుమారుడు శ్రీ మొహమ్మద్ యాసిన్‌గారి భూమి వారి పురాతన గృహస్థలము పీర్లమసీదు వెనుకప్రక్కనవున్న స్థలము పై సంఘము కొనుటకు నిశ్చయించుకున్నది. ఇట్టి భూమిపై యెవరికిగాని ఏవిధమైన ఆక్షేపణలైనా వున్నయెడల 8 రోజులలోపల పై సంఘము వారికి తెలియజేయవలయును. గడువు మీరిన తర్వాత యెట్టి ఆక్షేపణలు అంగీకరించబడవు.

ఇట్లు,

ఎ. నర్సింగరావు,

అధ్యక్షులు

మేడ్చల్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి లి॥

Edited Printed and published by N. Narothm Reddy M. A. for the Golkonda Publications Ltdat Golkonda Printing Press, Hyderabad (A. P.)

3-9-65 శుక్రవారం ఉ॥ 10-30 ఆటతో గొప్ప విడుదల

నేడే ప్లాన్లు ప్రారంభం:

దీపక్ —ఉ॥ 11-00 నుండి 1-00 గం. మధ్యన

నటరాజ్ 11-00 నుండి 1-00 గం.

సా॥ 8-00 నుండి 6-00 గం. మధ్యన

మరియు రామా-వరంగల్ పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్

3-9-65 శుక్రవారం మ॥ 12-30 కు విడుదల



బ్రెనిడాడ్ మిరమర్ నైట్ క్లబ్‌లోని ప్రపంచఖ్యాతి చెందిన లింబో నృత్యం ఉత్తర, దక్షిణ అమెరికాల ప్రముఖమైన పాటలు, నృత్యములతో ఆనందించండి

"అమెరికా బై నైట్"

(ఈస్ట్‌మన్ కలర్, పనోరమాటిక్ స్క్రీన్)

(ప్రయోజనులకు మాత్రమే)

జమ్ ఖుద్ మహల్

(పూర్తి ఏర్‌కండిషన్డు) హైదరాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్ తెరువబడును

—హన్స పిక్చర్స్ రిలీజ్

3-9-65 శుక్రవారం మ॥ 12-30కు

గొప్ప విడుదల

లక్ష్మీకాంత్ ప్యారేలాల్

అవార్డులు పొందినవారిచే ఆహ్లాదకరమైన సంగీతంతో నిండిన అనన్య సామాన్యమైన ఆకర్షణీయ చిత్రం.

ఎ. ఆర్. ఖాన్ ప్రెజెంట్స్:

సంగమ్ ఫిల్మ్స్:

హమ్ సబ్ ఉస్తాద్ హైం

దర్శకత్వం: మారుతి నిర్మాణం: ఎ. వి. మోహన్ సంగీతం: లక్ష్మీకాంత్-ప్యారేలాల్

తా: కిషోర్‌కుమార్, అమిత, దారాసింగ్, షేక్ ముక్తార్, బేలాబోస్, మారుతి.

ప్యాలెస్-హైదరాబాద్ మనోహర్-సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

ఆటల సమయములలో అడ్వాన్స్ బుకింగ్

—రామకృష్ణా పిక్చర్స్ రిలీజ్